


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 18 సెప్టెంబర్ 2025 18 పేజీలు


## ఘనంగా ప్రజాపాలన

# దినోత్సవ వేడుకలు



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి


ప్రజా పాలన దినోత్సవాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్ని జిల్లాల పోలీస్ పరేడ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొని జాతీయ జెండాను ఎగుర వేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.



(వివరాలు లోపలి పేజిల్లో)



























# ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**- జాతీయ జెండాను ఎగురవేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్-హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే**

సూర్య రాజన్న సిరిసిల్ల.

ప్రజా పాలన దినోత్సవాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితే హాజరయ్యారు. ముందుగా జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఎగుర వేశారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై వివరించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడారు. సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ నాటి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో ఐక్యమై 77 సంవత్స రాలు పూర్తి చేసుకుని 78వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుం టున్నామన్నారు. 1948 సెప్టెం బర్ 17న సువిశాల భారత దేశంలో తెలంగాణ అంతర్భాగమైన రోజు స్వతంత్ర్య భారతావనిలో 60 ఏండ్ల స్వీయ అస్తిత్వం కోసం ఉద్యమించి స్వరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ నేడు



అభివృద్ధి పథంలో ముందంజలో ఉన్నదని చెప్పడానికి చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం తేదీ డిసెంబర్ 9 2023న కొలువుదీరి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం గా నిర్వహిస్తున్నదని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారం లోకి వచ్చిన 48 గంటల నుంచి అమలు చేయడం ప్రారంభించిందని,2047 నాటికి దేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామని వెల్లడించారు.ఈ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047' అన్న ఆయన,2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ %-% 2047 రూపుదిద్దుకొందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ప్రజా ప్రభుత్వం ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను అంకెలతో యుక్తంగా వివరించారు. మహిళల అభ్యున్నతే ధ్యేయంగా: ఇందిరా మహిళా శక్తిలో భాగంగా డీఆర్డీఓ, మెప్మా ఆద్వర్యంలో జిల్లాలోని ఎస్ హెచ్ జీల ద్వారా 23 ఫర్టిలైజర్ షాపులు ప్రారంభించడం జరిగిందని, శ్రీ నిధి ద్వారా 25 కోట్ల రుణాలను మహిళలకు అందించామని వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 1,17,370 మందికి పింఛన్లు అందజేస్తున్నామని,నేతన్నలకు చేతినిం డా పని కల్పించేందుకు ఇందిరా మహిళా శక్తి చీరల కార్యక్రమాన్ని ప్రారంభించామని ఆయన వివరించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయి, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యంతోనే దేశ అభివృద్ధి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

మహిళ ఆరోగ్యంగా ఉంటేనే తన కుటుంబం తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు."స్వస్త్ నారి-స్వశక్త్ పరివార్ అభియాన్", 8వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాలను దేశంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోనూ ఈ వర్చువల్ ప్రారంభోత్సవం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా బుధవారం నుండి వచ్చే నెల రెండు వరకు అన్ని జనరల్ ఆసుపత్రుల్లో క్యాంపులు నిర్వహించి మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నారు.ప్రారంభ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళ తన ఆరోగ్యం పట్ల పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో జిల్లాలో " ఆరోగ్య మహిళ" కార్యక్రమాన్ని రెండేళ్ల క్రితమే ప్రారంభించి విజయవంతంగా నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆరోగ్య మహిళ



కార్యక్రమం ద్వారా 13 సంవత్సరాలు దాటిన బాలికలు మొదలుకొని మహిళలందరికీ 50 రకాల 50వేల రూపాయలు ఖరీదు చేసే ఉచిత వైద్య పరీక్షలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ జిల్లాలో 85 శాతం మందికి పరీక్షలు పూర్తయ్యాయని అన్నారు.ఈ పరీక్షల ద్వారా క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నయం చేసే అవకాశం ఉంటుందని అన్నారు. మహిళలను చైతన్యం చేసే శుక్రవారం సభ ద్వారా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తున్నామని తెలిపారు. గర్భిణీలకు ఏఎంసీ పరీక్షలు, టీఫా స్కానింగ్ వంటి విషయాల పట్ల అవగాహన కల్పిస్తున్నా మని అన్నారు. జిల్లాలో పోషణ మాసం కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తున్నా మని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారులను ప్రభుత్వ ఆసుపత్రిలోని ఎన్ఆర్ సి సెంటర్ కు తీసుకొచ్చి ఒకసారి పరీక్ష చేయించా లని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసు పత్రిలో వైద్యులు, సిబ్బంది రోగులకు ఎల్లవేళలా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. గర్భిణీలకు వైద్య పరీక్షల గురించి తెలిపే ఎస్సీపీ కార్డులను అందజేశారు. అనంతరం క్రిటికల్ కేర్ విభాగంలోని ఐసియు వార్డులను సందర్శించారు. ఇక్కడ రోగులకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని సదరం క్యాంప్‌ను పరిశీలిం చారు. సదరం సర్టిఫికెట్ల జారీ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో గోగుల అటెండర్ ల కోసం నిర్మిస్తున్న నూతన షెడ్ ను, క్యాంటీన్‌ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జి జి హెచ్ సూపరింటెండెంట్ వీరారెడ్డి పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అంగన్వాడీ టీచర్లదే కీలక పాత్ర

**- పోషణ మాసోత్సవ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

సూర్య తిమ్మాపూర్

ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయడం లో అంగన్ వాడీ టీచర్ల పాత్ర అత్యంత కీలక మైనదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఎల్.ఎం.డీ కాలనీలో మహిళా ప్రాంగణంలో పోషణ మాసోత్సవం ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల్లో చదివే పిల్లలను శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అంగన్వాడీ టీచర్లపై ఉందన్నారు. అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేసినవారవుతారని ఆయన పేర్కొన్నారు. అంగన్ వాడీ కేంద్రాలపై ప్రజల్లో కొంత అపనమ్మకం ఉందని, వారిలో నమ్మకాన్ని కలిగించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహం వల్ల అంగన్ వాడీ కేంద్రాల పనితీరు ఎంతో మెరుగుపడిందని, ప్రైవేటు పాఠశాలలు దీటుగా పని చేస్తున్నా యన్నారు. అనంతరం పోస్టర్‌ను ఆవిష్కరించడమే కాకుండా చిన్నారులకు అన్నప్రాసన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమాధికారి ఎం.సరస్వతి, మహిళా ప్రాంగణం జిల్లా



మేనేజర్ సుధారాణి, ఇంచార్జ్ సీడీపీవో శ్రీలత, తిమ్మాపూర్ మండలతహశీల్దార్ కె. శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుల్లారావుతోపాటు ప్రాంగ ణం పరిధిలోని మండలాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తెలంగాణ ప్రజల కల సాకారమైంది

**- రాష్ట్ర బిసి కమిషన్ చైర్మెన్ నిరంజన్**

**- జిల్లాలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు**

సూర్య జగిత్యాల ప్రతినిధి




ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తెలంగాణ ప్రజల కల సాకారమైందని రాష్ట్ర బి సి కమిషన్ చైర్మెన్ నిరంజన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అధికార అనధికారులకు ప్రజా పాలనా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత లు కలిసి రాష్ట్ర బీ. సీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్కి పూల మొక్క అందించి స్వాగతం పలికారు .ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా సాధించిన ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, రాజా గౌడ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

# గుండెపోటుతో మాజీ మహిళ కౌన్సిలర్ మృతి

**- క్రిమి సంహారక మందు తాగిన భర్త**

సూర్య జమ్మికుంట



జమ్మికుంట పట్టణంలోని లెక్చరర్స్ కాలనీలో నివాసముంటున్న మాజీ కౌన్సిలర్ దిడ్డి శ్రీదేవి (54) గుండెపోటుతో మృతి చెందినట్లు సమాచారం జమ్మికుంట గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ గా గతంలో పనిచేసిన శ్రీదేవి మంగళవారం రాత్రి గుండపోటుతో మృతి చెందిందని ఆమె లేకుండా తాను బ్రతకలేనని భర్త దిడ్డి సుధాకర్ సైతం క్రిమిసంహారక మందు తాగడంతో అతన్ని చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. వీరికి ఇద్దరు సంతానం కుమార్తె హైదరాబాదులో నివాసం ఉంటుండగా కాగా కుమారుడు అమెరికా లో ఉంటున్నాడు శ్రీదేవి మృతి అనుమానస్పదంగా ఉండడంతో మృతురాలి తల్లి పోరండ్ల తిరుపతమ్మ పిర్యాదు మేరకు జమ్మికుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు ప్రైవేటు ఆసుపత్రిలో సుధాకర్ చికిత్స పొందుతుండగా అతని వాంగ్మూలనన్ని నమోదు చేశారు

# అల్ఫోర్స్ గర్ల్స్ హైస్కూల్‌లో ఘనంగా స్పోర్ట్స్ మీట్

సూర్య కరీంనగర్

విద్యార్థులకు ప్రాథమిక దశ ఉండే వివిధ క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందిం చాలని మన వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించి విజేతలుగా నిలపాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాల పల్లిలోని అల్ఫోర్స్ గర్ల్స్ హై స్కూల్లో వేడుకగా నిర్వహించినటువంటి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలని ప్రారంభించారు. పోటీల ప్రారంభానికి ముందు వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని కనబరచాలని, వాటిలోని విషయాలను సాధన చేసి పట్టు సాధించి వివిధ స్థాయిలలో పోటీలకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటి గెలవాలని అన్నారు. ప్రణాళికలో భాగంగా నేడు విద్యార్థులకు ఫుట్బాల్, వాలీబాల్, త్రోబాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ, టెన్నికాయింట్, ఖో-ఖో తదితర పోటీలను నిర్వహించడం జరిగిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 18 సెప్టెంబర్ 2025




# ప్రతి మహిళ వైద్య పరీక్షలు చేయించుకోవాలి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- సిరిసిల్ల అంబేద్కర్ నగర్ యూపీహెచ్‌సీలో స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ ప్రారంభం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

మహిళలు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఈ నెల 17 వ తేదీ నుంచి వచ్చే నెల 2 వ తేదీ వరకు నిర్వహించనున్న స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పీ హెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో ప్రత్యేక వైద్య నిపుణులతో ఆరోగ్య పరీక్షలు చేస్తారని వివరించారు. మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలన్నారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికా



రుల సహకారంతో ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల ఆరోగ్య పరీక్షలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్య శిబిరాలకు తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి సమన్వయంతో పని చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబములి అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులచే కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తామని, ప్రజల భాగస్వామ్యంతో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, నిశ్చయి మిత్ర వాలంటరీలు రిజిస్ట్రేషన్లు చేస్తారని వివరించారు. టీబీ నియంత్రణకు నిక్షయ మిత్ర ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అనంతరం పది మందికి టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లు పంపిణీ చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

**- ఉత్తమ పనితీరు చూపుతున్న అధికారులకు అభినందనలు - నిర్మాణాలకు ఇసుక కొరత ఉంటే తహసీల్దార్లను సంప్రదించాలి**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

నిర్ణయించిన లక్ష్యం మేరకు హౌసింగ్ శాఖ అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ఆ శాఖ అధికారులతో సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లాలోని ఆయా మండలాల వారిగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, మార్కింగ్ చేసిన ఇండ్లు, నిర్మాణం జరుగుతున్న ఇండ్లు, వాటి పురోగతి వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, జిల్లాకి ప్రభుత్వం 10234 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 5308 ఇండ్ల మార్కింగ్ జరిగిందని, 2549 ఇండ్లు బేస్మెంట్ స్థాయికి, 618 గోడల దశ వరకు, 285 ఇండ్లు రూఫ్ వరకు, 2 ఇండ్ల నిర్మాణం పూర్తి జరి



గాయని మిగిలినా ఇండ్ల వివరాలు ఆన్లైన్ చేయాలని తెలిపారు. ముంపు గ్రామాలకు కేటాయించిన ఇండ్ల పై ప్రత్యేక దృష్టి సారించాలని, లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. సంబంధిత ఏఈలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. వేగంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయిస్తున్న అధికారులను అభినందించారు. మిగతా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇండ్లు పూర్తి సిద్ధంగా ఉంచాలని సూచించారు. కొన్ని మండలాల్లో నిర్మాణాల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలు నియంత్రణలో ఉండేలా మండల స్థాయి ప్రైస్ కమిటీ ద్వారా ధరలు నియంత్రించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, ఇసుక తీసుకెళ్ళెందుకు కూలీ, రవాణా చార్జీలు మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, జిల్లాలో ఎక్కడైనా 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక సరఫరా కోసం వసూలు చేస్తే అధికారుల దృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇసుక కోసం ఇబ్బందులు ఎదురైతే సంబంధిత తహసీల్దార్లను సంప్రదించాలని, లబ్ధిదారులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పిడి హౌసింగ్ శంకర్ రెడ్డి మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజపాలన దినోత్సవం

**సూర్య రుద్రంగి**

మండల వ్యాప్తంగా తెలంగాణ ప్రజపాలన దినోత్సవ వేడులకు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద మండల అధ్యక్షుడు తూం జలపతి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పుష్పలత, పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్సై శ్రీనివాస్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. మానాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగరవేశాలు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నర్సయ్య, గండి నారాయణ, కొమురె శంకర్, పల్లి గంగాధర్, కేసీరెడ్డి నర్సరెడ్డి, కొమ్ము రవీందర్ రెడ్డి, జక్కు మోహన్, జక్కు వంశీ, జక్కుల లక్ష్మీ నర్సయ్య, ఎర్రం రాజ లింగం, తర్రే లింగం, అక్కెన పల్లి శ్రీనివాస్, గండి అశోక్‌లతో పాటు నాయకులు, అధికారులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులపై పట్టు సాధించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- స్కూల్ ఆవరణ పరిశుభ్రంగా ఉండాలి**

**సూర్య.ఇల్లంతకుంట**



అన్నీ తరగతుల్లోని ప్రతి విద్యార్థి అన్నీ సబ్జెక్ట్‌లపై పట్టు సాధించేందుకు ఉపాధ్యాయుడికి శ్రద్ధ వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం మండలం రహీంఖాన్ పేట మోడల్ స్కూల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించి, విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణపై ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని సాధన చేయించాలని సూచించారు. విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, అన్ని పాఠ్యాంశాలపై విద్యార్థులకు పట్టు వచ్చేలా మెరుగైన రీతిలో బోధించాలని ఆదేశించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**సూర్య చందుర్తి**





పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పత్రికముఖంగా గ్రామ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా చందుర్తి మండల కేంద్రంలో బహిరంగంగా వ్యర్థ పదార్థాలు వేస్తున్న చికెన్ సెంటర్, ఇతర షాపు యజమానులు బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థ పదార్థాలను వేయడం వల్ల దోమలు, ఈగలు, బ్యాక్టీరియాలో తయారై ఆరోగ్యానికి నష్టం కలిగిస్తాయని అన్నారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా వ్యర్థలను డంపు యార్డుకు తరలించడం జరుగుతుందని తెలిపారు. మురికి నీటి కాలువలలో చెత్త వేయవద్దని సూచించారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య గంభీరావుపేట**



మండల వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పాలన వివరిస్తూ ప్రజాపాలన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజేందర్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దారు మారుతీ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరి శెట్టి విజయ-తిరుపతి బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు ఫ్యాక్స్ డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ లో మౌలిక వసతులు కల్పించాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**- కందికట్కూర్ లో ఇందిరమ్మ కాలనీలో పరిశీలన**

**సూర్య.ఇల్లంతకుంట**



ఇందిరమ్మ కాలనీలో మౌలిక వస తులు కల్పించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. బుధవారం ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో బుధవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీలో నీరు నిలిచి ఉండడాన్ని కలెక్టర్ గమనించారు. ఈ కాలనీలో సీసీ రోడ్డు, మురుగు కాలువలు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. కాలనీలో కావలసిన అన్ని వసతులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచిం చారు. స్థానికులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశిం చారు. ఎంపీడీఓ శశికళ, శ్రీనివాస్, నాయబ్ తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

గురువారం 18 సెప్టెంబర్ 2025



# పక్షం రోజులు గడుస్తున్న పట్టింపులేదు..!

**- మంచి నీటికోసం రోడ్డెక్కిన గ్రామస్థులు - ఖాళీ బిందెలతో ఆందోళనకు దిగిన మహిళలు**

**- ఇదేనా ప్రజా పాలన..అంటూ గ్రామస్తుల ఆగ్రహం**

**సూర్య,రాయికల్**



మండుటెండలు లేవు.. కదు వేసవి కాదు. నీరు లేక కాదు..కరువొచ్చి కాదు.అధికారుల అలసత్వం,పాలకుల పట్టింపు లేకపోవడంతో, ఆ గ్రామస్థులకు తాగేందుకు మంచి నీరు లేక, నిత్యావసరాలకు మంచి నీరు లేక,పక్షం రోజులకు పైగా గడుస్తున్న పాలకులు పట్టించుకోకపోవడం,అధికారులు అలసత్వం వహిస్తున్నారంటూ ఆగ్రహించిన గ్రామస్తులు గ్రామ పంచాయతీ ముందు గల రోడ్డుపై బైఠాయించి ఖాళీ బిందెలతో ఆందోళనకు దిగిన సంఘటన రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో బుధవారం జరిగింది.గ్రామస్థుల వివరాల ప్రకారం గత 15 రోజులకు పైగా నుండి త్రాగునీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని,పట్టించుకునే నాధుడే కరువయ్యారని మహిళలు ఖాళీ బిందెలతో ఆందోళనకు దిగి వారి ఆవేదన వ్యక్తం చేశారు.నల్లా నీరు రాకపోవడంతో దగ్గరలో ఉన్న వ్యవసాయ బావులు, వాడుకలలో లేని చేద బావులు నుండి నీరు తెచ్చుకొని త్రాగడంతో విష జ్వరాలు వస్తున్నాయని, అధికారులకు,నాయకులకు పలుమార్లు విన్నవించుకున్న ఎలాంటి స్పందన లేదని,నీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు.రహదారిపై నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి అధికారులు నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. అధికారులు,నాయకులు స్పందించి త్రాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపాలని లేని యెడల మండల స్థాయిలో ఆందోళన చేపడతామని ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్ల బిల్లులను ముక్కు పిండి వసూలు చేసే అధికారులు ఏం చేస్తున్నారని, ఇంటి బిల్లు, నల్ల బిల్లు వసూలు చేసే పాలకులు అధికారులు గ్రామ సమస్యలపై స్పందించకపోవడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శికి పలు మార్లు విన్నవించినా, పట్టించుకోవడం లేదని,గ్రామ ప్రత్యేకాధికారి గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామస్తులు ఆరోపించారు.పాలకులు లేని సమయంలో గ్రామ పరిపాలన అధికారులు ప్రజల సమస్యలు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.గ్రామ పంచాయతీ అధికారులు తమకు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ,గ్రామస్తుల సమస్యలను పెడ చెవిన పెడుతున్నారని అన్నారు. పక్షంకు పైగా గ్రామస్తుల బాగోగులు పట్టించుకోనీ అధికారుల పాలకుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ తాము నిరసన చేపట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇట్టి విషయమై సంబంధిత మండల అభివృద్ధి అధికారి చిరంజీవిని వివరణ కోరగా గ్రామంలో నీటి సమస్య గురించి రెండు రోజుల క్రితమే తమ దృష్టికి రావడం జరిగిందని, గ్రామంలో పైపులైన్ లీకేజీ వల్ల సమస్య తరించడం జరిగిందని, వెంటనే సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఇట్టి సమస్యపై సంబంధిత ఎంపీడీవోకు "సూర్య" ప్రతినిధి సమాచారం తెలియజేయగా వెంటనే సంబంధిత గ్రామ నాయకులకు,అధికారులకు వెంటనే సమస్య పరిష్కరించాలని సూచించడంతో అధికారులు సమస్య పరిష్కారం పట్ల దృష్టి సారించారు.

## అధ్యాపకులకు ఎమ్మెల్యే అభినందనలు

**సూర్య జగిత్యాల**



కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తూ పలు శాఖలలో నూతనంగా నియమింపబడ్డ పలువురు అధ్యాపకులను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అభినందించారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల జగిత్యాలలో ఎన్సిసి లెఫ్టినెంట్ అధికారిగా జంతుశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్గా బోధన విధులు నిర్వహిస్తున్న పర్లపల్లి రాజుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందారు. కళాశాలలో వృక్షశాస్త్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్ శాతవాహన యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్గా నియమించబడ్డారు డాక్టర్ రాజు జువాలజీ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్గా నియమించబడ్డారు. డాక్టర్ సాయి మధుకర్ కెమిస్ట్రీ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబర్గా శాతవాహన యూనివర్సిటీలో నియమించబడ్డారు.ఈ సందర్భంగా జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అశోక్,చెరుకూరి శ్రీనివాస్,సిరిసిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలం సముద్రాల పల్లి గ్రామంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ 75వ జన్మదినము పురస్కరించుకొని మండల అధ్యక్షులు బండ నర్సింహా రెడ్డి, బీజేపీ మండల నాయకులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో తిర్మలాపూర్ ఇంచార్జి ఇటవేణి మహేందర్,జిల్లా నాయకులు బుచ్చి రాములు,చల్ల శ్రీనివాస్ రెడ్డి,obc మోర్చా మండలం అధ్యక్షులు కొలకని సాయి బాబా,ఏడమల రవీందర్ రెడ్డి,భైరి హరీష్,రేగుల రమేష్,పల్లె రాంగోపాల్, గుంటుక అంజి పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం

**సూర్య జగిత్యాల**



తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జాతీయ జెండా విష్కరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్,అనిల్ కుమార్, రామ్ నరసింహారెడ్డి,సుధాకర్, కరుణాకర్ ఆర్.ఐ లు కిరణ్ కుమార్,సైదులు, వేణు, ఎస్.ఐలు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో కర్య్యులంలో మోటివేషనల్ తరగతులు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలలోని శ్రీ చైతన్య టెక్నో కర్య్యులం పాఠశాలలో ప్రిన్సిపాల్ సచిన్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు మోటివేషనల్ స్పీకర్తో చదువుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ లాంటి కార్యక్రమల వలన విద్యార్థులు చదువులో ముందంజలో ఉండడమే కాకుండా వారిలో సృజనాత్మకత పెంపొందింపజేసే విధంగా మా పాఠశాల ప్రయత్నిస్తుందని తెలిపారు. అంతేకాకుండా సద్బుద్ధి సత్ప్రవర్తన మంచి చెడులపై అవగాహన కలిగి వారు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తారని అన్నారు. వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే ఉద్దేశంతో మేము అహర్నిశలు కృషి చేస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ. జి.ఏం. రాజు, కోఆర్డినేటర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వనమహోత్సవం

**సూర్య కోరుట్ల టౌన్**



జిల్లా అటవీ శాఖ, జిల్లా యువజన క్రీడావిభాగం, N.S.S కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో 'వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నడికట్ల సాందీప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమం ఒక మంచి కార్యక్రమం అని" ఏక్ పేడ్ మాకే నామ్" అనే పేరుతో ప్రతి విద్యార్థి ఒక చెట్టును నాటే భాధ్యతను తీసుకోవాలని రాబోయే రాబోయే తరాల్ని ప్రకృతి వైపరిత్యాల నుండి రక్షించేవి చెట్లేనని కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన ప్రాణవాయువువును అందించేది చెట్లేనని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పెంచే భాధ్యత ప్రతి విద్యార్థి విధిగా తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్వోలు సురేష్ రావ్,అరుణ్ కుమార్,చైతన్య శ్రీ(F.R.O),పారెస్ట్ రేంజ్ సిబ్బంది,కోరుట్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల,NSS కోఆర్డినేటర్ Dr.E.రాజకుమార్ అధ్యాపక,అధ్యాపకేతర బృందం విద్యార్థిని,విధ్యార్థులు పాల్గోని వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## అమరవీరుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

**సూర్య జగిత్యాల అర్బన్**



తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్, పెన్షనర్స్ అసోసియేషన్స్ కార్యాలయాల ఆవరణల్లో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠ్య పుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల చరిత్రను చేర్చాల్లన్నారు.ఆ పోరాట చరిత్రను ఈ నాటి తరానికి స్ఫూర్తిదాయకంగా తెలియ పరిచేందుకు తెలంగాణ చరిత్రను, సంస్కృతి, సాంప్రదాయాలను శాశ్వతం చేసేందుకు ప్రభుత్వం శ్రద్ద వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీ ఉద్యోగుల జేఏసి జిల్లా చైర్మన్ నాగేందర్ రెడ్డి,ట్రెసా జిల్లా అధ్యక్షుడు ఎం.డి.వకీల్, సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి.సి.హన్మంత్ రెడ్డి,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, కట్ట గంగాధర్, ఎం.డి.యాకూబ్, దిండిగాల విఠల్, నారాయణ,బాలయ్య, సయ్యద్ యూసుఫ్, ఎం.డి.ఇక్బాల్,రాజ్ గోపాల్ చారి, కొండాపూర్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకవిష్కరణ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య జగిత్యాల టౌన్**



ప్రజా పాలనా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి బి. సత్య ప్రసాద్ జిల్లా పరిషత్ కార్యాలయంలో బుధవారం జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హెూదాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సి.ఈ.ఓ గౌతమ్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేసిన మున్సిపల్ కమిషనర్ రవీందర్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్,టీపీఎస్ రమ్య,ఏఈ లక్ష్మీ JAO శివకుమార్,ఇంచార్జి రెవెన్యూ ఆఫీసర్ క్రాంతి కుమార్,సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్,అశోక్,వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

గురువారం 18 సెప్టెంబర్ 2025




### మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించేందుకు

# స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ అమలు

### - పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించేందుకు స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం అమలు చేస్తున్నామని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇల్లు బాగుండాలంటే మన ఇంటిలోనే మహిళలు వారి ఆరోగ్యం బాగుండాలని అన్నారు. మహిళల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా కేంద్ర ప్రభుత్వ పథకాన్ని వినియోగించుకుంటూ వైద్య పరీక్షలు చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య క్యాంపులో హెల్త్ చెక్ అప్ చేసుకోవాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగిన మహిళలకు సంబంధిత చికిత్సను కూడా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా ఆసు



పత్రిలో ప్రతినెల దాదాపు 200 పైగా ప్రసవాలు విజయవంతంగా జరుగుతున్నాయని, ఈ సేవలో కూడా వినియోగించుకోవాలని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి, అంబులెన్స్ సేవలు అందించేందుకు అవసరమైన సొమ్ము ఎంపీ నిధుల నుంచి అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ స్వస్త్ నారీ, సాశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమాన్ని నేడు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని అన్నారు. మన కుటుంబంలో ఉన్న మహిళ ఆరోగ్యంగా ఉంటే, కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది అనే ఉద్దేశంతో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు 15 రోజులు మహిళల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల పట్ల ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు, పి. హెచ్.సిలలో స్పెషాలిటీ డాక్టర్లను ఏర్పాటు చేసి మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించడం జరుగుతుందని అన్నారు. హైపర్ టెన్షన్, దయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్,ఇయర్స్ స్పెషలిస్ట్, డెర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకొంటున్నామని అన్నారు. మహిళలు తమకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న కూడా సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి

### - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య-సుల్తానాబాద్**

సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. బుధవారం పట్టణంలోని కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్ళే రోడ్డు విస్తరణ పనులను, రూ. 65 లక్షల నిధులతో చేపట్టిన నూతన ఆర్ అండ్ బి గదుల నిర్మాణ పనులను, పూసల రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే విజయరమణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ఐబీ చౌరస్తా నుంచి శాంతినగర్ చౌరస్తా వరకు రోడ్డు వెడల్పు నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నట్టు చెప్పారు. ఈ నేపథ్యంలో ఐబి చౌరస్తా నుంచి ఉన్న వాణి



జ్య సముదాయ గదులను కూల్చివేసి వాటి వెనుక భాగంలో కొత్తగా గదులను నిర్మిస్తున్నామని అన్నారు. నూతన గదుల నిర్మాణం పూర్తయిన తర్వాతనే ముందున్న దుకాణాలను కూల్చివేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా ఐబి చౌరస్తాను విస్తరించి రోడ్డును వెడల్పు చేసేందుకు జిల్లా కలెక్టర్ చొరవతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, కాంగ్రెస్ నాయకులు దానాయక్ దామోదర్ రావు, సాయిరి మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, కుమార్ కిషోర్, అమిరిశెట్టి రాజలింగం, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తానులో తెలంగాణాను విలీనం చేసే కుట్రలు

### - ఏబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తెలంగాణా ప్రాంతాన్ని పాకిస్తానులో విలీనం చేయాలని ముస్లీం రజాకర్లు చేసిన కుట్రలను సర్దార్ వల్లభాయ్ పటేల్ తెగువతో తెలంగాణాకు స్వాతంత్ర్యం అందించారని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు పేర్కొన్నారు. తెలంగాణా విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం బసుస్టాండ్ వద్ద జాతీయ పతాకావిష్కరణ చేసిన అనంతరం రాంబాబు మాట్లాడుతూ, భారతదేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర సిద్ధించిన తర్వాత కూడా తెలంగాణ రాష్ట్రానికి స్వాతంత్రం రాలేదన్నారు. ఆ సమయంలో ఇక్కడ పాలిస్తున్నటువంటి నిజాం రజాకార్లు కాసిం రాజ్వి నియంతృత్వ పాలనలో హిందువులు అనేక రకాల అరాచకాలకు, అత్యాచారాలకు గురయ్యారని తెలిపారు. ఇది మనదేశం కాదు ఇది మనస్వాతంత్రం కాదు అంటూ తెలంగాణా ప్రాంతాన్ని పాకిస్తానులో విలీనం చేయాలనే ఒక కుట్రపూరిత చర్యకు ఉన్న నిజాం రజాకార్లు కుట్ర పన్నుతున్న నేపథ్యంలో అప్పటి సమయంలో కేంద్ర హోంమంత్రిగా ఉన్నటువంటి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ ద్వారా ఆపరేషన్



పోలోనే సైనికచర్య తెలంగాణను కూడా భారతదేశంలో విలీనం చేయడం జరిగిందని రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్, నగర కార్యదర్శి అరవింద్, నాయకులు విగ్నేష్, అరవింద్, దేవా, దినేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వబ్రాహ్మణ జయంతి వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**




కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం, మల్యాల, పెగడపల్లి, కునారం గ్రామాల్లో విశ్వబ్రాహ్మణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ కుల బాంధవుల ఆధ్వర్యంలో విశ్వకర్మ పతావిష్కరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు ధరణి మణికంఠ చారి, ఉపాధ్యక్షులు రంగు సదానందం, ప్రధాన కార్యదర్శి పోలోజు శ్రీనివాస్, సహాయ కార్యదర్శి శ్రీరామోజు వెంకటేశ్వర్లు, కార్యదర్శి సేపూరి కనుకాచారి, కోశాధికారి రావుల సంపత్ చారి, గౌరవ సలహా దారులు బొజ్జ వెంకటేశ్వర్లు, ధరణి బిక్షపతి, సభ్యులు మునిగంటి దేవేంద్ర చారి, కందుకూరి రాజన్న, సేపూరి రవీంద్ర చారి, కందుకూరి రవి కిరణ్, సేపూరి సుమన్, రంగు నారాయణ, బసవత్తుల లక్ష్మణాచారి, బసవత్తుల జ్ఞానేంద్ర చారి, పల్లెర్ల నారాయణ, కొత్తూరి చందర్, కొత్తూరి కోటేశ్వర్, కొత్తూరి ప్రశాంత్, కొత్తూరి అరవింద్, పల్లెర్ల మారుతి, కాగితాల రవీంద్రతో పాటు ఆయా పార్టీల నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కుటుంబానికి చెక్కు అందించిన మంత్రి

**సూర్య ధర్మారం**



ధర్మారం మండల కేంద్రంలోని మేడవేని రాజేశం హమాలీగా పని చేస్తూ గత కొన్ని నెలల క్రితం ప్రమాద వశాత్తూ లారీ పైనుండి కింద పడి మరణించగా వారి కుటుంబానికి ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ ద్వారా మంజూరు అయిన 1 లక్ష రూపాయల చెక్కులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాజేశం కుటుంబానికి అందజేశారు.

## నూతన నియామకం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



భారతీయ జనతా పార్టీ అనుబంధ సంస్థ భారతీయ జనతా యువ మోర్చా (BJYM) 8వ కాలనీ మండల అధ్యక్షులుగా ఐలవేన అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆకుల అఖిల్ గౌడ్ నియమిస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శశికుమార్ ప్రకటించారు. అనిల్ కుమార్ గతంలో ABVP కేశవనగర్ మండల కన్వీనర్‌గా,అలాగే BJYM జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంలో అనిల్‌కుమార్ తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి, రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుల సంధ్యా రాణి, జిల్లా నాయకులు మూకిరి రాజు,అలాగే కాలనీ,మండలం,పట్టణ బీజేపీ సీనియర్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్జీసీ బ్రాండ్ అంబాసిడర్‌గా అంజన్ కుమార్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర పర్యావరణం, అడవులు, సాంకేతిక శాఖకు చెందిన నేషనల్ గ్రీన్ కార్ప్స్ బ్రాండ్ అంబాసిడర్‌గా గూళ్ళ అంజన్ కుమార్ నియమితులయ్యారు. ఈ నియామకాన్ని ఆదివారం ప్రకటించారు. గూళ్ళ అంజన్ కుమార్ ఇదివరకు పెద్దపల్లి జిల్లా ఎన్‌జీసీ కోఆర్డినేటర్‌గా పనిచేశారు. ప్రస్తుతం ఆయన పెద్దపల్లి జిల్లాలోని జడ్పీహెచ్‌ఎస్ ఎన్టీపీసీ జ్యోతినగర్ పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ మాట్లాడుతూ ఈ పదవి పర్యావరణ పరిరక్షణ, విద్య పట్ల తనకున్న నిబద్ధతకు గుర్తింపుగా భావిస్తున్నానని తెలిపారు. బ్రాండ్ అంబాసిడర్‌గా పర్యావరణంపై అవగాహన పెంచడానికి, యువతలో స్ఫూర్తి నింపడానికి,పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# బతుకమ్మ, దసరా పండుగల నిర్వహణకు ఏర్పాట్లు చేయండి

## - అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం

**సూర్య తిమ్మాపూర్**



మానకొండూర్ నియోజకవర్గం వ్యాప్తంగా బతుకమ్మ, దసరా పండుగల నిర్వహణకు అవసరైన ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. బుధవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో బతుకమ్మ, దసరా పండుగల ఏర్పాట్లపై ఆరు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీవోలు, పోలీసు అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బతుకమ్మ, దసరా నవరాత్రోత్సవ ఏర్పాట్లను ఘనంగా చేయాలన్నారు. అంతేకాకుండా చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్, పారిశుద్ధ్యం తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులంతా సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీవోలు వరలక్ష్మి, శ్రీనివాస్, వేముల సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, కె.ప్రవీణ్, తహసీల్దార్లు విజయ్ కుమార్, పార్థసారథి, కె.శ్రీనివాస్ రెడ్డి, జె.నరేందర్, చంద్రశేఖర్, తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, తిమ్మాపూర్ ఎస్ఐ కె.శ్రీకాంత్ గౌడ్ తోపాటు పలువురు ఎంపీవోలు పాల్గొన్నారు.

**- ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన జీపీవోలు**

ఇటీవల నియోజకవర్గం వ్యాప్తంగా కొత్తగా బదిలీపై వచ్చిన జీపీవోలు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో బుధవారం వారంతా ఎమ్మెల్యే కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారంతా పరిచయం చేసుకున్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన, ప్రధాని నరేంద్ర మోది, విశ్వకర్మ జయంతోత్సవ వేడుకలు

**సూర్య గన్నేరువరం**



తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు, ప్రధాని నరేంద్ర మోది జన్మదినోత్సవ సందర్భంగా 50 మందితో రక్తదాన శిబిరం, విశ్వకర్మ జయంతి వేడుకలను బిజెపి గన్నేరువరం మండలం శాఖ ఘనంగా నిర్వహించింది. ఇట్టి కార్యక్రమాలకు మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలలోని అన్ని పోలింగ్ బూత్ కేంద్రాల్లో జాతీయ జెండా ఎగరవేశారు.మండల కేంద్రంలో నికేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సొల్లు అజయ్ వర్మ, రామచంద్రం, ఎలేటి చంద్రారెడ్డి, బండి తిరుపతి,పుల్లెల రాము, అటికం రామచంద్రం,పుల్లెల జగన్ మోహన్,మచ్చ బాలరాజు, రామిడి కృష్ణమూర్తి,బద్ధం అనంతరెడ్డి,బలరాం రెడ్డి, కాంతాల, రాజిరెడ్డి, అరికాంతం నరసింహారెడ్డి,మునిగంటి లింగయ్య కాంతల శ్రీనివాస్ రెడ్డి, నరసింహ స్వామి,శేఖర్ రెడ్డి, వినయ్, లక్ష్మింపతి, చంద్రశేఖర్, సురేందర్ గూడూరి జగన్, అంజయ్య మద్దూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**సూర్య కరీంనగర్ టౌన్**



మై భారత్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో (వికాస్ దివాస్) మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా వారి గురించి వ్యాసరచన పోటీ, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది అని పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ అందజేశారు.వ్యాసరచన పోటీలలో గెలుపొందినవారు ప్రథమ బహుమతి ఏ.సర్వజిత్, ద్వితీయ బహుమతి బి. సాత్విక,తృతీయ బహుమతి సాయి తన్మయి, ఉపన్యాస పోటీలో ప్రథమ బహుమతి వివేక్ వంశీ, ద్వితీయ బహుమతి ప్రసంజిత్ , తృతీయ బహుమతి ఎస్.దుర్గ భవాని గెలుపొందారు. గెలుపొందిన వారికి బహుమతులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, యువతరం యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు బుస రాకేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ధనపురి సాగర్,విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలో నారాయణ స్కూల్ విద్యార్థికి బ్రాంజ్ మెడల్

**సూర్య కోరుట్ల టౌన్**



గద్వాల్ పట్టణంలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలో నారాయణ స్కూల్ విద్యార్థిని చిన్నారి దీపిక శ్రీ బ్రాంజ్ మెడల్ సాధించింది.చిన్నారి దీపికశ్రీనీ శ్రీ నారాయణ స్కూల్ పాఠశాల కరెస్పాండంట్ పిన్నంశెట్టి జ్యోతిర్మయి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కరీంనగర్ సర్కిల్ పర్యవేక్షక ఇంజనీరు మేక రమేష్ బాబు జాతీయ జెండాను ఎగురవేసి మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసినారు.అనంతరం మాట్లాడుతూ విద్యుత్తు ఉద్యోగులు నాణ్యమైన నిరంతరంగ విద్యుత్తును వినియోగదారులకు రైతులకు పారిశ్రామిక లకు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఈలు కే ఉపేందర్,జంపాల రాజౌ, లక్ష్మారెడ్డి, SAO రాజేంద్రప్రసాద్ ఏడీలు లావణ్య, అంజయ్య, పంజాల శ్రీనివాస్ గౌడ్,జి శ్రీనివాస్,ఏవోస్ అరవిందు, సునీత, సత్యనారాయణ, పిఓ బండారీ చంద్రయ్య,సంపత్ కుమార్,నజీబ్,కుసుమ శ్రీనివాస్,ఎన్. శ్రీహరి, కామెర శ్రీనివాస్,ఏఈలు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో తెలంగాణ విమోచన, ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ సిబిఎస్ఇ పాఠశాలలో తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రజాపాలన దినోత్సవాన్ని, దేశభక్తి, ఉత్సాహం, విద్యాపరమైన ఆత్మపరిశీలనతో జరుపుకున్నారు. రాష్ట్ర విశిష్ట చరిత్రను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని స్మరించుకునే విధంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణతో ప్రారంభమై,జాతీయ గీతం ఆలాపనతో సాగింది. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఈ. ప్రసాద్ రావు విద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు తెలంగాణ విమోచన, ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రష్మిత, కె.హన్మంతరావు, ప్రిన్సిపాల్ గోపికృష్ణ, కోఆర్డినేటర్లు రబీంద్ర పాత్రో, నాగరాజు, రాము, భవాని నిఖిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో పండగలా సంక్షేమ పథకాలు

**- మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్**

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ రాష్ట్రలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృద్ధితో పండగ వాతావరణం నెలకొందని చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్బంగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ కొత్తూరి మహేష్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో వైస్–చైర్మన్ మునిగాల రాజేందర్, సభ్యులు పెరుమండ్ల రవీందర్,ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, యాంసని సాంబయ్య, గ్రెన్ మార్చంట్ అసోషియేషన్ అధ్యక్షలు కొల్లూరి ఆనందము, వ్యాపాంస్తులు పెద్ది లక్ష్మికాంతము, తోడుపునూరి లక్ష్మయ్య, తోడుపునూరి సత్తన్న, నలుమాచు విజయ్ కుమార్, మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**




కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడి జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఐఏఎస్ ని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీచరణ్ గౌడ్, జిల్లా కార్యదర్శి సంఘము లక్ష్మణ్ రావు, ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, రాగి శ్రీనివాస్, ఒంటెల రవీందర్ రెడ్డి, ఒంటెల ప్రసాద్ రెడ్డి, గంగారపు రమేష్, ఏ.వి. రాజేశ్వర రావు, కోట రామస్వామి, శంకర్, పెండ్యాల కేశవరెడ్డి, లింగయ్య, కొండయ్య, నగేష్, అస్గర్, అల్లే శ్రీనివాస్, కాంతయ్య, పవన్, కమలాకర్, తిరుమల్, కరుణాకర్ తదితర ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్ కేంద్రాలలో బిజెపి శ్రేణులు జాతీయ జెండాను ఎగరవేశారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, మేకల ప్రభాకర్ యాదవ్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, గుజ్జ శ్రీనివాస్, బండ రమణారెడ్డి, జానపట్ల స్వామి, సత్యనారాయణ, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రతీ గ్రామంలో విమోచన దినోత్సవ వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



నైజాం రాక్షస పాల నకు విమోచన జరిగిన సెప్టెంబర్ 17 సందర్భంగా బుధవారం ప్రతీ గ్రామంలో జాతీ య జెండాను ఎగురవేసి విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు. మన్నెంపల్లి గ్రామంలో జరిగిన వేడుకల్లో మండల కార్యకర్తలు హాజరై సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరించారు. సేవా పక్వాడ్ మండల కన్వీనర్ కొయ్యడ శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు చింతం శ్రీనివాస్, సీనియర్ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి, కొండపాక ప్రభాకర్, వేల్పుల ఓదయ్య,బూత్ అధ్యక్షులు కోతి రాజు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గొల్ల గణేష్, కామెర వెంకటేష్, దుర్గుంటి చంద్రశేఖర్ రెడ్డి, కిన్నెర ముత్తిలింగం, మోతె కొమురయ్య, సుదగోని శ్రీనివాస్,ఇనుకొండ రమేష్,కందుకూరి ఈశ్వర చారి,అరుకాల సత్యనారాయణ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవమును పురస్కరించుకొని కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పగిడిమర్రి సోలమన్ బస్ స్టేషన్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములో ఎస్. భూపతిరెడ్డి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆపరేషన్స్ ), కరీంనగర్ రీజియన్, ఎ. శంకరయ్య, అకౌంట్స్ ఆఫీసర్, కరీంనగర్ రీజియన్, బి. సత్తయ్య, అసిస్టెంట్ మేనేజర్, పర్సనల్ మేనేజర్ కార్యాలయము, కరీంనగర్, జోనల్,రీజనల్ మేనేజర్ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు కళల్లోనూ రాణించాలి

**- జిల్లా స్థాయి "కళోత్సవ్" పోటీల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్**



విద్యార్థులు చదువుతోపాటు వివిధ కళలు, క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "కళోత్సవ్" పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ కళా పోటీలను సంగీతం, నృత్యం, కథ, దృశ్య కళలు వంటి 12 కేటగిరీలలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మండల స్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి జిల్లా స్థాయి పోటీలను బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా వివిధ కళలు, ఆటల్లోనూ రాణించాలని అన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు ఇలాంటి పోటీలు ఉత్తమ వేదికగా నిలుస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ఇలాంటి పోటీలకు ప్రోత్సహించాలని అన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విభిన్న రంగాల్లో రాణించేందుకు జిల్లా యంత్రాంగం ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. అన్ని అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలు ప్రతిబింబించేందుకు ఇలాంటి కార్యక్రమాలు వేదికగా ఉంటాయని అన్నారు. మరో తరానికి ఇలాంటి ఆచార సాంప్రదాయాలను వివరించేందుకు మంచి అవకాశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, జ్యూరీ మెంబర్లు పాల్గొన్నారు.అనంతరం కళోత్సవంలో భాగంగా జిల్లా సైన్స్ మ్యూజియంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన కథలు చెప్పడం, దృశ్య కళల పోటీలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ పాల్గొన్నారు.

# అద్విత విద్యార్థుల కరాటే విజయ కేతనం

**- దక్షిణ భారత కరాటే ఛాంపియన్‌షిప్ 2025లో బంగారు పతకాలు**

**సూర్య కరీంనగర్**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు తమ శక్తి, క్రమశిక్షణ, ప్రతిభను ప్రదర్శిస్తూ, ఛాంపియన్స్ కరాటే అకాడమీ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని సాయి మహాలక్ష్మి గార్డెన్ లో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2025లో అద్భుత ప్రతిభ కనబరిచారు. అండర్-14 విభాగంలో కాటా, కుమిటే ఈవెంట్స్‌లో 2వ తరగతిలో కాంస్యం: సస్య,3వ తరగతిలో కాంస్యం:ముస్తాఫా షేక్,4వ తరగతిలో బంగారం:ఎం. సిద్ధిక్ష, ఎం. విరాజాక్షి, ఎస్.నాగ ప్రణవ్,వెండి:కృష్ణ దోద్వారియా, ఎం. సాయి రిష్విక్, కె. అమోఘ్, కాంస్యం:ఆదిల్ అహ్మద్, అలీనా మిస్బా, అర్హం షరీఫ్ షేక్, కె. దీషన్, బి. హిరణ్య, జి. షైనిత, ఎం. చైత్ర, ఎం.డి. నిహాలుద్దిన్,5వ తరగతిలో బంగారం:కె. ఆరాధ్య,కాంస్యం:కె. హార్దిక్, సాన్వి నైనా,6వ తరగతిలో బంగారం:ఎం. సాత్విక్,వెండి: ఎస్. రణ్వి,కాంస్యం:కె. ఇషాన్వి,9వ తరగతిలో బంగారం:వై. విశ్వక్ సేన్ పథకాలు సాధించి రెండు గ్రాండ్ ఛాంపియన్‌షిప్‌లు గెలుచుకున్న అరుదైన ఘనత సాధించారు.ఈ సందర్భంగా చైర్మన్ కోమరయ్య సోగాని మాట్లాడుతూ, విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణ, దృఢ సంకల్పాన్ని ప్రశంసించారు. ఇలాంటి విజయాలు నేటి పిల్లలు సరైన అవకాశాలు కల్పిస్తే చదువులోనే కాక సహపాఠ్య కార్యక్రమాలలోనూ అగ్రగాములవుతారని ఆయన తెలిపారు.పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సోగాని విద్యార్థుల కృషి, పట్టుదల, క్రీడాస్ఫూర్తిని అభినందించారు. ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ కూడా ఈ విజేతల విజయాలను ఇతర విద్యార్థులకు ప్రేరణగా తీసుకొని ప్రతీ రంగంలోనూ రాణించాలని ప్రోత్సహించారు. అలాగే కోచ్ ప్రసన్న, తల్లిదండ్రుల నిరంతర సహకారాన్ని ప్రశంసించారు.ఈ ఛాంపియన్‌షిప్ లో అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు దక్షిణ భారత దేశవ్యాప్తంగా పోటీపడిన వారిలో గర్వకారణంగా నిలిచారు.

## ప్రజాభవన్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



జాతీయ జెండా ఆవిష్కరించి ఎమ్మెల్యే కవ్వంపల్లి నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి పొందిన తెలంగాణ లో ఇంతకాలానికి ఇప్పుడు అసలు సిసలైన ప్రజాస్వామ్య పాలన కొనసాగుతున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా బుధవారం ఎల్ఎండీ కాలనీ లోని ప్రజాభవన్‌లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి పొంది భారతావనిలో హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజును రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. సువిశాల భారతావనిలో తెలంగాణ అంతర్భాగమైన రోజును పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా ప్రజలకు, మానకొండూర్ నియోజకవర్గ ప్రజలకు ఆయన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, పార్టీ నాయకులు బండి మల్లేశం, అలువాల కుమార్, పెంట వినోద్ కుమార్, వేల్పుల మధు, కేతిరెడ్డి ఎల్లారెడ్డి, బి.రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**




భారతీయ మజ్దూర్ సంఘ్ కరీంనగర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జాతీయ కార్మిక దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది. సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతి, జాతీయ కార్మిక దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ విశ్వకర్మ మొట్టమొదటి ఇంజనీరు,సమస్త పనిముట్ల సృష్టికర్త,శ్రామిక వర్గానికి ఆది దేవుడు. శ్రమకు,సృజనాత్మకతకు, నైపుణ్యానికి, ప్రాధాన్యతనిస్తూ కష్టపడి పనిచేసే ప్రతి కార్మికున్ని గౌరవించుకోవాలని, సెప్టెంబర్ 17 విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించుకొని, సెలవు దినంగా ప్రకటించాలని బిఎంఎస్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా,అధ్యక్ష కార్యదర్శులు పసుల శ్రావణ్,తొర్తి శ్రీనివాస్,నాయకులు దేవరనేని మహేందర్ రావు, విక్రమ్, గుర్రం వెంకటేష్, రవి,శ్రీనివాస్,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు...

**సూర్య రామడుగు**



బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో రామడుగు మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.తదనంతరం మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో పూల మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్,మాజీ మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్,యువ మోర్చా మండల అధ్యక్షుడు దురుశెట్టి రమేష్, మండల కార్యదర్శిలు గుంట అశోక్,సిరిమల్ల మదన్ మోహన్, యువ మోర్చా మండల అధికార ప్రతినిధి మాడిశెట్టి అనిల్,సీనియర్ నాయకులు కట్ట రవీందర్,మునిగంటి శ్రీనివాస్ చారి,షెవెళ్ల అక్షయ్,బూత్ కమిటీ అధ్యక్షులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుడా కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ సుడా కార్యాలయంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్, కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి మువ్వన్నెల జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత దినోత్సవం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ సమైక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు నాయకత్వంలో జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ ఎంఎల్సీ, పార్టీ ప్రధాన కార్యదర్శి నారదాసు లక్ష్మణ్ రావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ విలీనం చారిత్రక ఘట్టాన్ని స్మరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ప్రజా పాలన దినోత్సవం

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా సంక్షేమానికి అంకితంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో పలువురు గ్రంథాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

**- వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు అన్నారు.హైదరాబాద్ గాంధీభవన్‌లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పదవీ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ, కరీంనగర్ ప్రజలు కాంగ్రెస్ వైపు ఏకగ్రీవంగా ఉన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను చిత్తుగా ఓడిస్తామని అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలను అధిక సంఖ్యలో గెలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడికి బహుమతిగా అందజేస్తామని తెలిపారు.తరువాత హైదరాబాద్ విలీన దినోత్సవంలో రాజేందర్ రావు, మహేష్ కుమార్ గౌడ్‌తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, మహాత్మా గాంధీ, నెహ్రూ,సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటాలకు నివాళులర్పించారు.

## తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బిజెపి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్**

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ.. ముస్లింల పోరాటంగా బిజెపి చిత్రీకరించడం చరిత్ర క్షమించదని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ అన్నారు. నిజాం పాలన అంతం కావడానికి కమ్యూనిస్టులే ప్రధాన పాత్ర వహించారని, అదే పోరాట ఫలితంగా పేదలకు 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ అయ్యిందని గుర్తు చేశారు.తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం దుర్మార్గమని ఆయన విమర్శించారు. కమ్యూనిస్టుల త్యాగాలను బిజెపి వక్రీకరించే ప్రయత్నం చేస్తోందని, చరిత్రను దాచలేరని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పొనగంటి కేదారి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, భావండ్లపెల్లి యుగేందర్, బూడిద సదాశివ, బీర్ల పద్మ, కసిబోజుల సంతోష్ చారి, నగునూరి రమేష్, బాకం ఆంజనేయులు, పి.సాంబయ్య, వెంకట్రాములు, తిరుపతి రెడ్డి, ప్రజ్వల్, రాజమల్లు గట్టయ్య, చింటూ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### పథకాలతో లబ్ధి పొందుతూ

# జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది

## - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## - ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పథకాల ద్వారా లక్షలాది మంది ప్రజలు లబ్ధి పొందుతూ జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ అలాం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేశం అమరవీరుల స్తూపానికి నివాళులర్పించారు. అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా ప్రజలకు, పోరాట యోధులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, నగర ప్రముఖులకు, జర్నలిస్టులకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నాను. 1948 సెప్టెంబర్ 17న నిజాం పాలన నుండి తెలంగాణ విముక్తి పొంది అఖండ భారత్‌లో



విలీనం అయింది. ఈ చారిత్రక దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం’ ’గా జరుపుకుంటోంది. ఈ సందర్భంగా వీర యోధులైన కొమరం భీమ్, చాకలి ఐలమ్మ, రావి నారాయణ రెడ్డి, కాళోజీ, దాశరథి తదితర మహనీయులను స్మరించుకుంటూ వారికి వందనాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల ఆకాంక్షల మేరకు సంక్షేమం, అభివృద్ధి దిశగా అనేక పథకాలు అమలవుతున్నాయి. జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా 5.35 కోట్ల మహిళలు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని వినియోగించుకుని 227 కోట్ల రూపాయల లబ్ధి పొందారు. గ్యాస్ సబ్సిడీ కింద ఇప్పటి వరకు 19.59 కోట్ల రూపాయలు భరించబడింది. గృహజ్యోతి పథకం ద్వారా ఒక లక్షా 58 వేలకుపైగా కుటుంబాలకు జీరో బిల్లులు జారీ చేసి 6.94 కోట్ల రూపాయలు చెల్లించారు. ఇందిరమ్మ రైతు భరోసా పథకం కింద ఒక లక్షా తొంభై వేల మంది రైతులకు 206 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. రుణమాఫీ పథకం కింద 79 వేలకుపైగా రైతుల రుణాలను 622 కోట్ల రూపాయల మేర మాఫీ చేయడం జరిగింది. రైతు బీమా, ఆత్మీయ భరోసా ద్వారా రైతు కుటుంబాలకు 33 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 15 వేల మందికి పైగా రోగులు 44 కోట్ల విలువైన ఉచిత శస్త్రచికిత్సలు చేయించుకున్నారు అని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 11,575 మందికి ఇండ్లు మంజూరు చేయగా, 5,844 ఇండ్ల పనులు వేగంగా జరుగుతున్నాయి. భూభారతి చట్టం ద్వారా 29 వేలకుపైగా రైతుల భూసమస్యలు పరిష్కార దశలో ఉన్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 3.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 720 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయబడింది.జిల్లాలో ఇప్పటి వరకు 39,645 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, 3.13 లక్షల కుటుంబాలకు ప్రతినెలా బియ్యం పంపిణీ జరుగుతోంది. సంక్షేమ హాస్టళ్లలో డైట్ ఛార్జీలు 200 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 40 శాతం పెంచి, కామన్ డైట్ మెనూ అమలు చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో 15 లక్షల పని దినాలు కల్పించి, 11 లక్షల మందికి పైగా ఉపాధి కూలీలకు ఉపాధి లభించింది. చేయూత పెన్షన్ ద్వారా ఒక లక్షా 36 వేల మందికి ప్రతినెలా 32 కోట్ల రూపాయలు అందిస్తున్నారు.మహిళా శక్తి, స్వయం సహాయక సంఘాలకు వందల కోట్లు రుణాలు మంజూరు చేసి, స్త్రీనిధి రుణాల ద్వారా మహిళలకు ఆర్థిక బలాన్ని కల్పిస్తున్నారు. ఈ అన్ని పథకాల ద్వారా లక్షలాది మంది ప్రజలు లబ్ధి పొందుతూ జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది అని అన్నారు.జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, జర్నలిస్టులకు, జిల్లా ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు



# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన

## - రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ అన్నారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుధవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకా విష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కోకటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతన ంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు.కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పండ్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు.గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్



వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు.రాజీవ్ ఆరొగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని , 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసిలకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో బుధవారంనాడు ప్రజపాలన దినోత్సవ వేడకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కమీషనరేట్ కేంద్రంలో గల క్వార్టర్స్ గార్డ్ వద్ద పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.కమీషనరేట్ పోలీస్ కార్యాలయం (సిపిఓ) లో జరిగిన కార్యక్రమంలో అడిషనల్ డిసిపి వెంకటరమణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి భీం రావు , ఎసిపి శ్రీనివాస్ రావు , శ్రీనివాస్ జి , వెంకటస్వామి , విజయ కుమార్ , వేణుగోపాల్ , యాదగిరిస్వామి , కమీషనరేట్ ఇన్స్పెక్టర్లు, ఆర్ఐ లతో పాటుగా వివిధ విభాగాలకు చెందిన సూపరిండెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

# పక్షం రోజుల పాటు స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాలు

## - కలెక్టర్ బి సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పక్షం రోజుల పాటు స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో స్వస్థ్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ పై జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ శిశు సంక్షేమ పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళల ఆరోగ్యం కోసం సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 2తేదీ వరకు స్వస్థ్ నారి స్వశక్తి పరివార అభియాన్ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. పోషణ మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు.సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు నిర్వహించు పోషణ మహోత్సవం కార్యక్రమంలో పౌష్టికాహార లోపాన్ని పిల్లలలో గర్భిణీలలో బాలింతలలో నివారించడం, రక్తహీనతను తగ్గించడం, ధైర్య మంచినీరు పరిశుభ్రత పారిశుధ్యం పౌష్టికాహారం గురించి ప్రజల్లో చైతన్యం కలిగించేలా పోషణ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. “వోకల్ ఫర్ లోకల్” నినాదంతో గ్రామీణ ఉత్పత్తులను ప్రోత్సహించి చిన్నపిల్లలకు మెరుగైన ఆహారపు అలవాట్లుఅలవర్చే విధంగా తగిన చర్యలు చేపట్టాలని కోరారు. మాతా, శిశు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధతోపాటు మహిళలకు వచ్చే వివిధ రకాలహైపర్ టెన్షన్, డయాబెటీస్, సర్వికల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, అనేమియా, టిబి వంటి వ్యాధులను ప్రాథమిక స్థాయిలో గుర్తించి పరీక్షలను నిర్వహించి సూచనలు ఇవ్వాలని తెలిపారు.మహిళలు ఎటువంటి ఆరోగ్య సమస్యలున్నా కూడా సమీప ఆరోగ్య కేంద్రంలో పరీక్షించుకోవాలని తెలిపారు. 15 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎం సి హెచ్ సూపరింటెండెంట్ కృష్ణ మూర్తి, జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్, డిడబ్ల్యూవో నరేష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ సేవలో ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

విశ్వకర్మ జయంతిని పునస్కరించుకొని వేములవాడ పట్టణం భగవంతు రావు నగర్ లో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ విశ్వకర్మ జయంతి మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్పెషల్ డేవలెప్మెంట్ ఫండ్ నుండి మంజూరు అయిన 6 లక్షల ప్రొసీడింగ్ కాపీని సంఘ సభ్యులకు అందజేశారు.



సూర్య
www.suryaa.com



# ఊషన్నపల్లి స్కూల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం

**- ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ మంద (కొనుకటి) శ్రీవాణి, ఆయా (బండారి)ఎడ్ల స్రవంతి**

సూర్య కాల్వ శ్రీరాంపూర్

కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను బుధవారం ఎంఈఓ సిరిమల్లే మహేష్ ప్రారంభించారు. మండలంలోని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వం ఇటీవల ప్రైమరీ సెక్షన్ మంజూరు చేసింది. దీనికిగాను ఈ ప్రీ ప్రైమరీ పాఠశాలకు ఒక ఇన్స్ట్రక్టర్, ఒక ఆయా నియమకానికి గత నెలలో దరఖాస్తులు ఆహ్వానించగా, గ్రామం నుంచి పలువురు విద్యావంతులైన యువతీ, యువకులు సంబంధిత పోస్ట్ కు దరఖాస్తు చేసుకున్నారు. ఈనెల 16న జిల్లా విద్యాశాఖ అధికారిని సంబంధిత పోస్ట్ల ఫలితాలు విడుదల చేయడంతో బుధవారం ఎంఈఓ మహేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్యతో కలిసి ఊషన్నపల్లి ప్రీప్రైమరీ పాఠశాల తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లి



దండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని ఆయన కోరారు. ప్రీ ప్రైమరీ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని నూతనంగా నియమితులైన ఇన్స్ట్రక్టర్ ఆయాలకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాలకు మంద (కొనుకటి) శ్రీవాణి ఇన్స్ట్రక్టర్గా, ఎడ్ల (బండారి) స్రవంతి ఆయాగా మెరిట్ ప్రాతిపది కన ఎంపికయ్యారని, అధికారుల ఆదేశానుసారం బుధవారం వారిని పాఠశాలలో జాయిన్ చేసుకున్నట్లు ఈర్ల సమ్మయ్య తెలిపారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన చక్కటి విద్యను అందించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్పర్సన్ పెండ్లి స్వరూప, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి, పిల్లల తల్లిదండ్రులు కూస సతీష్, కూస రాజు, కొనుకటి శ్రీకాంత్, బండారి శంకర్, మధ్యాహ్న భోజన నిర్వహకులు విజయలక్ష్మి, ధరణి రజని, పైడిపల్లి లింగయ్య, విజయలక్ష్మి, సతీష్ పలువురు గ్రామస్తులు, విద్యార్థినీ, విద్యార్థులు, పలువురు పాల్గొన్నారు.



# ఎదుటివారిపై కరుణ,దయాగుణం కలిగి ఉండాలి

**- జమాతే ఇస్లామి హింద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. అమ్జద్ ఖాన్**

సూర్య - మానకొండూర్

ఎదుటి మనుషులపై కరుణ,దయాగుణం కలిగి ఉండాలని జమాతే ఇస్లామి హింద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. అమ్జద్ ఖాన్ అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలో మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) విశ్వ కారుణ్యమూర్తి అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జే.ఐ.హెచ్. సభ్యులు అబ్దుల్ మోహిద్ హమిద్ మాట్లాడుతూ ఇస్లాం ధర్మంలోని బోధనలు, ముఖ్యంగా ప్రవక్త యొక్క దయ, కరుణ, పొరుగువారితో దయతో వ్యవహరించడంపై వివరించారు. నిజాయితీ, వాగ్దానాలను గౌరవించడం, అన్యాయం, అశ్లీలతను నివారించడం వంటి వాటిని ఈ సమావేశంలో వివరించారు. ప్రవక్త యొక్క జీవితలో జరిగిన సంఘటనలను తెలియజేసారు. జీవిత సత్యాన్ని, దేవుని పట్ల మన



ఆలోచనలు ఎలా ఉంటాయని అందరి ఆత్మలో ఒకే దేవుడు ఉంటాడని చెప్పారు. జమేతి ఇస్లామీ యావత్ కరీంనగర్ జిల్లా ప్రజలను వివిధ మాధ్యమాల ద్వారా ప్రవక్త జీవిత చరిత్రను తెలియపరచడానికి ముందుకు వచ్చారని తెలిపారు. దేవుని దగ్గర నిజాయితీపరులు అవినీతిపరులు అనే రెండే రెండు వర్గాలు ఉంటాయని మేము ఏవర్గానికి చెందిన వారము తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 18,19,20, తేదీలలో సీరత్ ఎక్స్పో కరీంనగర్ సర్కస్ గ్రౌండ్లో సభ చేపట్టనున్నారని మానకొండూర్ మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ అక్కడికి వచ్చి ప్రవక్త జీవిత చరిత్రపై ఎక్స్పోను వీక్షించాలని ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జీవించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండీ. అబ్దుల్ మోహిద్ హమిద్, ముజితాభాఖాన్, ఎండీ జబ్బర్ ఖాన్, ఎండీ గౌస్ ఖాన్, సయ్యద్ పాషాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవం నిర్వహణ

**- పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

సూర్య రాజన్న సిరిసిల్ల.



బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన యజ్ఞ మహోత్సవ్ విరాట్ విశ్వకర్మ ఉత్సవ వేడుకలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీసీ కుల సంఘాల నాయకులు,జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి విశ్వకర్మ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, పూల మాలలు వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో అధికా రికంగా విశ్వకర్మ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, విరాట్ విశ్వ కర్మ దైవ రూపంగా, ఆధ్యాత్మికతతో, భక్తిశ్రద్ధలతో జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలో పూర్వకాలంలో అద్భుతమైన నైపుణ్యంతో విరాట్ విశ్వకర్మ వంటి మహనీయులు దైవసమానులుగా ఉన్నారని, మన భవిష్యత్తు తరాలు వారు ఇలాంటి మహనీయుల గురించి తెలుసుకోవాలని, అందుకు ఇలాంటి ఉత్సవాలు దోహద పడతాయని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సౌజన్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విశ్వకర్మ కుల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**- పలు చోట్ల జాతీయ పతాకాల ఆవిష్కరణ**

సూర్యముస్తాబాద్

ముస్తాబాద్ మండలంలోని వివేకానంద ప్రధాన కూడలి ఆవరణంలో బీజేపీ మండల అధ్యక్షులు సౌళ్ళ క్రాంతి




జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజీవ్ గాంధీ ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్ల బాల్రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే ముస్తాబాద్ తహసీల్దార్ కార్యాలయంపై తాసిల్దార్ రామచంద్రం జాతీయ జెండాను ఎగురవేశారు. సాయుధపోరాటంలో అమరులైన వారికి ఘనంగా నివాళులర్పించారు. వారి త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## కమాన్ పూర్‌లో విశ్వకర్మ జయంతి

సూర్య, సెంటినరీ కాలనీ

కమాన్ పూర్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు బొజ్జ రాజసాగర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. విశ్వకర్మ



భగవాన్‌కి పూజా కార్యక్రమం నిర్వహించి ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాటికొండ రవి, స్వర్ణకార సంఘం అధ్యక్షులు సంగోజు చారి, నరసింహ చారి, వేణు సత్యం, సంపత్,లింగాచారి,కుమారస్వామి, బ్రహ్మం,మండల విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్య

సూర్య కరీంనగర్

కుటుంబ సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురైన వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన కరీంనగర్ గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం, బొమ్మకల్ గ్రామానికి చెందిన గాలి పృధ్వి రాజ్ (40) భార్యతో విడాకులు జరిగి ఆవేదనకు గురయ్యాడు. జీవితం పట్ల విరక్తి చెంది తన ఇంటిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయంపై మృతుడి తండ్రి ఎల్లయ్య ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి పంచనామా నిర్వహించి విచారణ చేపట్టినట్లు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం

సూర్య, చొప్పదండి

చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామం నుండి మల్యాల క్రాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 50



కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఈ రోడ్డు నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న చొప్పదండి మండల ప్రజలకే కాకుండా నియోజకవర్గంలోని నాలుగు మండలాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న దర్శనానికి ప్రయాణ భారం తగ్గుతుందన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం,జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లకు మండల కాంగ్రెస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే

**- బాధిత కుటుంబానికి రూ. 50వేల చెక్కును అందించిన మేడిపల్లి సత్యం**

సూర్య గంగాధర

గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన కొట్టపల్లి స్రవంతి అనే మహిళ క్యాన్సర్ వ్యాధితో



బాధపడుతూ ఇటీవల మరణించింది. స్రవంతికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా స్రవంతి కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ ప్రమీల సత్పతితో మాట్లాడి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. దీంతో ప్రభుత్వం తరపున రూ.50 వేలు మంజూరు కాగా బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్న తమ కుటుంబాన్ని ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈయన వెంట మార్కెట్కాం కమిటీ చైర్మన్లై జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్, రామిడి రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులపై కేసులను ఎత్తివేయించిన ఎమ్మెల్యే

**- సీజ్ చేసిన పవర్ లూమ్స్‌ను తిరిగి పునరుద్ధరించిన అధికారులు**

సూర్య గంగాధర

గంగాధర మండలం గర్శకుర్తిలో గత నాలుగు రోజుల క్రితం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పవర్ లూమ్స్ పై దాడులు చేశారు. పవర్ లూమ్స్ ను సీజ్



చేసి, కలర్ బట్టలు నేస్తున్నారని నేపంతో చేనేత కార్మికులపైన కేసులు నమోదు చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గ్రామానికి వెళ్లి చేనేత కార్మికులతో విషయం తెలుసుకొని అధికారులు అక్రమంగా తమపై కేసులు నమోదు చేశారని కార్మికులు ఎమ్మెల్యేకు వివరించడంతో స్పందించి చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌కు ఫోనులో మాట్లాడారు. చేనేత కార్మికులపై అధికారులు పెట్టిన కేసులు ఎత్తివేయాలని, సీజ్ చేసిన పవర్ లోన్స్ తిరిగి పునరుద్ధరించాలని కోరారు. ఎమ్మెల్యే చొరవతో చేనేత కార్మికులపై పెట్టిన కేసులను విజిలెన్స్ అధికారులు ఎత్తివేయడ పవార్లూమ్స్ తిరిగి పునరుద్దరణ చేశారు. గంటల వ్యవధిలోని తమపై పెట్టిన కేసులను ఎత్తివేయించడంతో గ్రామ చేనేత కార్మికులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# బైపాస్ గుండా ఫోర్ వే రోడ్డు నిర్మాణము చేపట్టాలి.

## - రసాభాసగా మారిన గ్రామసభ - పెద్ద ఎత్తున సుందరగిరి గ్రామస్తులు తరలివచ్చారు

**సూర్య చిగురుమామిడి.**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో స్థానిక రైతు వేదికలో బుధవారం రోజు నిర్వహించిన గ్రామసభలో హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు చేపట్టబోయే నాలుగు వరుసల రహదారి నిర్మాణం కొరకు సుందరగిరి గ్రామ స్పెషల్ ఆఫీసర్, మండల తహసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు, ఇట్టి సమావేశంలో ఫోర్ వే నాలుగు వరసల రహదారి నిర్మాణంలో భాగంగా ఇండ్లు మరియు నివేశ స్థలాలు కోల్పోతున్న ప్రజలు ఫోర్ వే నిర్మాణం వల్ల సర్వస్వం కోల్పోవుచున్నామని భార్యా పిల్లలతో సహా వీదినపడబోతున్నామని ఆవేదన వెలుబుచ్చారు, ఫోర్ వే నిర్మాణం కొరకు ప్రభుత్వం పునరాలోచన చేయాలని బైపాస్ గుండా ఫోర్ వే నిర్మాణం చేపట్టాలని బాధిత కుటుంబాలు తెలిపారు. ఇట్టి విషయం పై గ్రామ స్పెషల్ ఆఫీసర్, తాహసిల్దార్ ముద్దసాని రమేష్ మాట్లాడుతూ ఫోర్ వే నిర్మాణంలో భాగంగా గ్రామ సరిహద్దు వరకు 50 ఫీట్లతో నిర్మాణం చేపడుతూ గ్రామం గుండా 40 ఫీట్లకు కుదించి రోడ్డు నిర్మాణం చేపట్టుటకు అందరూ సహకరించాలని తెలిపారు. ఉన్న కొద్దిపాటి స్థలము, ఇండ్లు పోయాక మేము ఎక్కడికి పోవాలని బాధిత కుటుంబాలు ఆందోళన చేశారు దీనితో సభలో గందరగోళం నెలకొనడంతో అధికారులు మరొకసారి సమావేశం నిర్వహిస్తామని తెలుపుతూ గ్రామసభను వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి, ఆర్ అండ్ బి ఏఈ, పంచాయతీ కార్యదర్శి గొల్లోని సంపత్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటి ఇంటికి విశ్వకర్మ భగవానుని చరిత్ర తీసుకెళ్లాలి

### - బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు

**సూర్య, గొల్లపల్లి**



ప్రతి ఇంటి ఇంటికి విశ్వకర్మ భగవానుని చరిత్ర తీసుకెళ్లాలని రాచకొండ యాదగిరి బాబు పిలుపునిచ్చారు. బీజేపీ జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బుధువారం రోజున విశ్వకర్మ భగవానుని జయంతి సందర్భంగా మండలంలోని విశ్వకర్మలకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి కన్నం అంజన్న, ధర్మపురి కన్వీనర్ కొమ్ము రాంబాబు జిల్లా ప్రధాన కార్యదర్శిలు పిల్లి శ్రీనివాస్ నడవాల తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కట్ట మహేష్, సీనియర్ నాయకులు ధనికుల నవీన్, బరిగల భూమయ్య, కొక్కు లక్ష్మణ్, కళ్యాణ్, ఎదులపురం సాయి, దూష ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## నాణ్యత ప్రమాణాలు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ జూనియర్ కళాశాల హాస్టల్ పై చర్యలు తీసుకోవాలి

### - దొగ్గలి శ్రీధర్ డిమాండ్

**సూర్య కరీంనగర్**



ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అనుమతులు లేకుండా హాస్టల్ నడపడం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం లేదు అని బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ అన్నారు. రెండు రోజుల క్రితం కరీంనగర్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయగా కోటా జూనియర్ కళాశాల ఎస్సార్ జూనియర్ కళాశాలలో వంట రూములలో శుభ్రత లేకపోవడం కాలం చెల్లిన వస్తువులు వాడడం లాంటివి అధికారులకు దొరికినాయి. ఇలా ఈ రెండు కళాశాల కాకుండా కరీంనగర్లో అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలలను తనిఖీలు చేయాలని వీటన్నింటికీ ప్రభుత్వం అనుమతి ఉందా లేదని అధికారులు తనిఖీచేయాలి. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వీటిని అన్నింటిని పట్టించుకోకుండా కళాశాలల ను తనిఖీ చేయడం లేదు. జూనియర్ కళాశాలలు తమ ఇష్టానుసారంగా హాస్టల్లో ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు ఇబ్బంది కలగజేస్తున్న పట్టించుకునే వారెవరు లేరు కరీంనగర్లోని జూనియర్ కళాశాలలో చాలా మటుకు అనుమతులు లేకుండానే హాస్టల్ నడుపుతున్నారు వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని అన్ని కళాశాలలను తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించేలా అలాగే అనుమతి లేని హాస్టల్లో మూసివేసి బాధ్యులైన యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో బుధవారం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవంను పురస్కరించుకొని ప్రజా పాలన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జాతీయ పతాకాలను ఎగురవేసి నివాళులు అర్పించారు. మున్సిపాలిటీలో కమిషనర్ సమ్మయ్య, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆంజనేయులు, రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కనకయ్య, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఆయా ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జాతీయ పతాకావిష్కరణ ఆవిష్కరింపజేశారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మున్సిపల్ ఆధ్వర్యంలో కార్మికులు, సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

## ప్రజా పాలనలో పరుగులు పెడుతున్న అభివృద్ధి, సంక్షేమం

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పురస్కరించుకుని చొప్పదండి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో శాసనసభ్యులు మేడిపల్లి సత్యం జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం చేతి రాతలో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం పొందిన చొప్పదండి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని చెట్టుపెల్లి సింధును ప్రత్యేకంగా అభినందించి ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం సుభిక్షం

### - బీజేపీ నేత వికాస్ రావు

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని నరేంద్ర మోది 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ రాజన్న గుడిలో బిజెపి నాయకులు జంటకోల్లగాలు మోక్కు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డిని కల్సిన నూతన గ్రామ సేవ సమితి అధ్యక్ష కార్యవర్గ సభ్యులు

**సూర్య, రాయికల్2**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో నూతనంగా ఏర్పాటైన గ్రామ సేవ సమితి కమిటీ సభ్యులు మాజీ మంత్రి జీవన్ రెడ్డిని ఇందిరాభవన్లో బుధవారం రోజున కలిశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి గౌడ్, ఉపాధ్యక్షులు ఒరగంటి శేఖర్, క్యాషియర్ కొక్కు శ్రీను, ఇతర కమిటీ సభ్యులు జీవన్ రెడ్డికి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి కమిటీ సభ్యులను అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యలు ఏవైనా సరే, వాటిని నా దృష్టికి తీసుకురా వాలని మీ గ్రామ సమస్యల పరిష్కారానికి సహకరి స్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య

**సూర్య-పెద్దపల్లి రూరల్**



గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ వీర బుచ్చయ్య అన్నారు. మండలంలోని రాంపల్లి గ్రామంలో శానిటేషన్, పంచాయతీ రికార్డులను , డంపింగ్ యార్డ్ లను డిపిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా డిపివో మాట్లాడుతూ ట్రాక్టర్ల ద్వారా తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. డిపివో వెంట ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి లు ఉన్నారు.

## స్వచ్ఛతాపై అవగాహన ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల పట్టణంలో స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం సిరిసిల్లలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడానికి స్వచ్ఛతా ర్యాలీని అంబేద్కర్ చౌరస్తా నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్ పిలు, పట్టణ ప్రజలు, ఎన్జీఓలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి.

### - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి వినతి.

**సూర్య జగిత్యాల**



తమ గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ కాలనీలో సిసి రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ చెలిగల్ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాల యం ఎమ్మెల్యేను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పెండెం రాములు, గౌడ సంఘం అధ్యక్షుడు అబ్బూరి మల్లేశం, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీడిత నిజాం పాలన నుండి విముక్తి విమోచన దినం

### - బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్

**సూర్య, వేములవాడ**



వేములవాడ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా విమోచన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ భారతదేశానికి 1947లో స్వతంత్రం వచ్చినప్పటికీ 48 సెప్టెంబర్ 17న తెలంగాణకు విముక్తి కలిగి విమోచన దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య మల్యాల**



మండలకేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం మండల కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. నియోజకవర్గంలోని అర్నకొండ గ్రామం నుంచి మల్యాల క్రాస్ రోడ్ వరకు 35 కిలోమీటర్లు సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరణ పనులకు 50 కోట్ల మంజూరు చేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి శ్రీనివాస్ గౌడ్ , దారం ఆదిరెడ్డి, వెలుమ లక్ష్మారెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి, తక్కలపల్లి సింగల్ విండో చైర్మన్ తొట్ల చంద్రశేఖర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముప్పారపు సాగర్ కాంగ్రెస్ నాయకులు మ్యాక లక్ష్మణ్, ఆగంతపు వంశీధర్, వీరబత్తిని ప్రసాద్, దిండు ప్రవీణ్, ఎండి ఇమామ్, ముత్యాల నరసింహారెడ్డి, నాగులపేట సంజీవ్ ,, కట్కూరి తిరుపతి, పొన్నం మల్లేశం, చెట్టుపల్లి నరేష్ , జంగిలి హనుమంతు, తీపి రెడ్డి కిషన్ రెడ్డి, గుర్రం వెంకన్న , షేక్ హుస్సేన్, నక్క అనిల్ , బండి రవి, నల్లపు మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## కమాన్పూర్లో ప్రజా పరిపాలన దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలో బుధవారం ప్రజా పరిపా లన దినోత్స వం ఘనంగా నిర్వహించుకున్నారు. మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ వైనాల రాజు, తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గంగాల లలిత, పోలీస్ స్టేషన్లో ఎస్సై కొట్టే ప్రసాద్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, సబ్ స్టేషన్ లో ఏ ఈ అశోక్, వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవ సాయ అధికారి గిరి రామకృష్ణ, జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం విజ య్ కుమార్ వివిధ పార్టీల అధ్యక్షులు కొయ్యడ సతీష్ సయ్యద్ సయ్యద్ అన్వర్, తాటికొండ శంకర్ మువ్వన్నెల జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమాల్లో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం తప్పా...

**- 24 గంటలు గడవక ముందే ఇంటిపై దాడి చేయించిన ఎమ్మెల్యే - దాడులు పునరావృతం అయితే ప్రజలే మిమ్మల్ని తరిమికొడుతారు**

**- మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ మరియు పులే విగ్రహాలకు పాలాభిషేకం చేసి పూలదండలు వేసి శుద్ధి చేయడం జరిగింది. కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేసిన తప్పా అని శంకేసి రవీందర్ ప్రశ్నించారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటిపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని బుధవారం రోజున మండల అధ్యక్షుడు శంకేసి రవీందర్, మ్యాదర వేన కుమార్ తీవ్రంగా ఖండించారు. నియోజకవర్గంలో మంథని ఎమ్మెల్యే కేవలం తన తండ్రి



శ్రీపాదరావు విగ్రహాలు మాత్రమే పెట్టుకుంటామని, ఇంటింటికి తన తండ్రి విగ్రహాలు ఇస్తామంటామని ఇంకా ఎవరి విగ్రహాలు ఉండవద్దనే ఆలోచనతో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటిపై కార్యకర్తలను పురమాయించి దాడి చేయించాడని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల గడవక ముందే ఇంతలా దాడికి పాల్పడితే మరో రెండేళ్ల ఎలా గట్టెక్కుతుందని మనం చూడాల్సిన పరిస్థితులు ఇక్కడ నెలకొన్నాయని అన్నారు. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించి 24 గంటలు గడవకముందే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఇంటిపై దాడికి దిగడం ఎంత అరాచకమో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. అధికార పార్టీ నాయకులు గుండాలు ఇలా దాడులకు దిగడం అమానుషమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కాపరబోయిన భాస్కర్,నాయకులు రొడ్డ శ్రీనివాస్, గాజుల ప్రసాద్,అసం తిరుపతి,గద్దల శంకర్,రెండ్ల అశోక్,జాపతి శేఖర్,వేల్పుల కుమార్,బర్ల కుమార్,బొంకూరి పోశం,కలవేన సదానందం,బుర్ర ముత్యాలు, దుబ్బాక సత్య రెడ్డి, తుమ్మల అశోక్,మేడగోని సదానందం,కాట అనిల్,ముస్త్యాల మహేష్,బొంకూరి మహేష్,ఇజ్జగిరి సాకేత్, ఇజ్జగిరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట, పేరపల్లి గ్రామాల్లో బుధవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పర్యటించి పలువురికి బాధిత కుటుంబాలను పరామర్శించారు. రొంపికుంట గ్రామంలో ఇటీవల గుమ్మడి వీరయ్య మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కుంట యశోదను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పేరపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బోగే తిరుపతి తల్లి పోచమ్మ ఇటీవల మరణించగా వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, నాయకులు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, గుర్రం లక్ష్మిమల్లు, చిందం తిరుపతి, కొయ్యడ కుమార్ యాదవ్ లతో పాటు తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలంగాణా విమోచన దినోత్సవ వేడుకలు

**సూర్య, ఇల్లంతకుంట**



తెలంగాణా విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గరుడ చౌరస్తాలో మండల బీజేపీ అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి నిజాం , రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభారీ బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, సేవా పక్షం కన్వీనర్ గుత్తికొండ రాంబాబు, కో కన్వీనర్లు తాళ్ల పాపిరెడ్డి, మట్ట పవన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, కంకణాల సురేందర్ రెడ్డి, అబ్బిడి తిరుపతి రెడ్డి, ఎండీ షఫీ,నల్ల లింగారెడ్డి,బొమ్మాడి శ్రీధర్ రెడ్డి, రావుల విజయ్ బాబు, మురహరి శంకర్,ఉప్పు దుర్గయ్య, చదువు సాయిరెడ్డి,ఇంగ్లే రమేష్, తిప్పరబోయిన సమ్మయ్య,కొక్కుల దేవేందర్,చిట్ల శ్రీనివాస్, రేణుకుంట్ల సంజీవ్, మద్దూరి మల్లేష్, విజయగిరి శ్రీనివాస్,ఎడ్ల తిరుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, జంగం సమ్మయ్య, శ్రీరాముల రమేష్,పుట్ట శ్రీధర్, సురేష్ , శానవేనా శ్రీనివాస్, మాదాసు మొగిలి, మోతె స్వామి, మేకల మురళి, దేవేందర్, రామ్ శివ, రాధారపు ఐలయ్య, కోడం భరత్, కోడం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఖబర్దార్ పుట్ట మధు నోరు అదుపులో పెట్టుకో

**- ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**సూర్య, ముత్తారం**



ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్, పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లేని బుచ్చారావు మాట్లాడుతూ శ్రీపాద రావు పై మాజీ జెడ్పిటిసి పుట్టమధుకు రాజకీయ బిక్ష పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్రీపాద రావు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రతినిధిగా ఆ పదవికి వన్నె తెచ్చి దేశంలోనే ఒక గొప్ప స్పీకర్ గా పేర్గొనడం జరిగింది. మంథని నియోజకవర్గ ప్రజలు శ్రీపాద రావు ను మూడుసార్లు, శ్రీధర్ బాబు ను ఐదు సార్లు ఎమ్మెల్యేగా మంథని నియోజకవర్గం ప్రజలు గెలిపించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవేన సంపత్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మాజీ సర్పంచులు తూటి రజిత-రఫీ, తాటిపాముల వకుళా రాణి-శంకర్, ముత్తారం మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ కోల విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల చందు, అమ్ము వెంకటస్వామి, గుడి కొండల్ రెడ్డి, కసిరోజుల చారి, అల్లం దేవేందర్ రెడ్డి, తోడేటి శశి కుమార్, ఆకోజు అశోక్, లక్కం రాజు, పసునూటి శంకర్, మాదాసి రవీందర్, కల్వచర్ల రాజ్ కుమార్, చొప్పరి సదయ్య, భోగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలో తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రామ్ ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు,గూడూరు భాస్కర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ నాగుల శ్రీనివాస్,పట్టణ ఉపాధ్యక్షులు మోర శ్రీహరి, ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, పట్టణ అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, దేవరాజు,నరసయ్య, శేఖర్,పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

**- నెరవేర్చేందుకు పునరంకితమై పని చేద్దాం**

**- జగిత్యాల ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్**

**సూర్య, కోరుట్ల టౌన్**



పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రణాళికా యుతంగా వెళ్ళన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేందుకు పునరంకితమై పని చేద్దామని జగిత్యాల ఐసీడీఎస్ పీడీ డాక్టర్ నరేష్ అన్నారు. కోరుట్ల పట్టణ సినారే కళాభవన్ పోషణ్ భీ పడాయి భీ పై కథలాపూర్,కోరుట్ల పట్టణ,కోరుట్ల మండలానికి చెందిన అంగన్ వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సీడీపీఓ కాసుపాక మణెమ్మ,సూపర్ వైజర్లు అలవాల భారతి,టీ.శోభారాణి,కథలాపూర్,కోరుట్ల పట్టణ,మండలాలకు చెందిన అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో స్వచ్ఛత హి భారీ ర్యాలీ

**సూర్య, జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్వచ్ఛత హీ సేవ మెగా ర్యాలీని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ఈ నెల 17 నేటి నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో %ా×% సతీష్, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్ స్పెక్టర్ సదానందం, ఈఈ శ్రీకాంత్ లతో పాటు మెప్మా ఆర్పిలు, పారిశుధ్య కార్మికులు, సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా విమోచన దినోత్సవం

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పూండ్ర నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పి సి సి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లెడ గంగాధర్, అల్లకొండ లింగం గౌడ్, వెన్నాలపు శ్రీహరి, గోపిడి ధనంజయ రెడ్డి, జవ్వాజి రవి,పులి హరి ప్రసాద్, ఆకుల శంకర్, వర్దినేని లింగా రావు,బజాజ్ మహేష్,అరుణ్,మోహన్,అశోక్, మల్లేష్,మొయిన్ తదితరులు ఉన్నారు.

## బయో మైనింగ్ లెగస్సి వేస్ట్ వర్క్స్ పరిశీలన

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాఘవపూర్ గుట్ట వద్ద మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద జరుగుతున్న బయో మైనింగ్ లెగస్సి వేస్ట్ వర్క్స్ పరిశీలించిన రీజనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీ షాహిద్ మసూద్ ఇంజనీరింగ్ విభాగం సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏజెన్సీ వారికి తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు తగు సూచనలు తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లు మరియు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వారిని శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ దవాఖానలో ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో లేక ఇబ్బందులు

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం బేగంపేట లోని ప్రభుత్వ దవాఖానలో ఉదయం వేళల్లోనే ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులో ఉండాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్, షుగర్ వంటి రక్త పరీక్షలు ఖాళీ కడుపుతో చేయాల్సి ఉండటం వల్ల రోగులు ఉదయం చాలా వేళకే దవాఖానకు వస్తున్నప్పటికీ, ల్యాబ్ టెక్నీషియన్ ఆ సమయం అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వాపోయారు. దవాఖానలో ఉదయం 10.00 గంటల తర్వాత మాత్రమే ల్యాబ్ టెక్నీషియన్ అందుబాటులోకి వస్తున్నారని, దీంతో పరీక్షల కోసం వచ్చినవారు పొట్ట ఖాళీగా ఎక్కువ సేపు వేచి ఉండాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా పెద్దవారు, డయాబెటిస్ రోగులు, గర్భిణీలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఉదయం 07.00 గంటల నుంచే దవాఖానలో రక్త నమూనాలు సేకరణ ప్రారంభిస్తే, రోగులకు పెద్ద సౌలభ్యం కలుగుతుంది. పరీక్షల కోసం ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా ఉంటుందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వ వైద్యశాఖ తక్షణమే చర్యలు తీసుకుని, ఉదయం వేళల్లోనే ల్యాబ్ టెక్నీషియన్ విధులకు హాజరయ్యేలా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల బిజెపి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. సెప్టెంబర్ 17 ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఇల్లంద కుంట మండల కేంద్రం లో నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రభారీ బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, సేవా పక్షం కన్వీనర్ గుత్తికొండ రాంబాబు, కో కన్వీనర్లు తాళ్ల పాపిరెడ్డి, మట్ట పవన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, కంకణాల సురేందర్ రెడ్డి, అబ్బిడి తిరుపతి రెడ్డి, ఎండీ షఫీ,నల్ల లింగారెడ్డి,బొమ్మాడి శ్రీధర్ రెడ్డి, రావుల విజయ్ బాబు, మురహరి శంకర్,ఉప్పు దుర్గయ్య, చదువు సాయిరెడ్డి,ఇంగ్లే రమేష్, తిప్పరబోయిన సమ్మయ్య,కొక్కుల దేవేందర్,చిట్ల శ్రీనివాస్, రేణుకుంట్ల సంజీవ్, మద్దూరి మల్లేష్, విజయగిరి శ్రీనివాస్,ఎడ్ల తిరుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, జంగం సమ్మయ్య, శ్రీరాముల రమేష్,పుట్ట శ్రీధర్, సురేష్ , శానవేనా శ్రీనివాస్, మాదాసు మొగిలి, మోతె స్వామి, మేకల మురళి, దేవేందర్, రామ్ శివ, రాధారపు ఐలయ్య, కోడం భరత్, కోడం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజమ్మ రక్షణకు కదిలిన యంత్రాంగం

## - తల్లిని పట్టించుకోని కొడుకులకు కౌన్సిలింగ్

**సూర్య, హుజురాబాద్ రూరల్**



వృద్ధాప్యంలో తనను కన్న కొడుకులే పట్టించుకోవడం లేదని అధికారులకు చెప్పిన ఫలితం లేదని కలెక్టర్ కు ఓ వృద్ధ తల్లి రాజమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో జిల్లా యంత్రాంగం కదిలి వచ్చింది. వివరాలలోకి వెళితే.... హుజురాబాద్ మండలం కనుకుల గిద్దె గ్రామానికి చెందిన ములుగు రాజమ్మ అనే వృద్ధురాలు తన ముగ్గురు కుమారులు తనను పోషించడం లేదని హుజురాబాద్ ఆర్డీవోకు ఫిర్యాదు చేసింది. దీంతో ఆయన స్పందించి కుమారులకు తల్లిని చూసుకోవాలని పోషణ నిమిత్తం నెలకు 3000 రూపాయలు ఒక్కొక్కరు ఇవ్వాలని ఆదేశించారు. కాగా ఆర్డీఓ ఆదేశాలను కుమారులు అమలు చేస్తున్నారా లేదా అన్న విషయాన్ని తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించడంతో బుధవారం అధికారులు గ్రామానికి వచ్చి రాజమ్మను కుటుంబ సభ్యులను కలిసి విచారణ జరిపారు. తల్లి పోషణ సక్రమంగా చేయడం లేదని తెలుసుకున్నవారు కుమారులకు కౌన్సిలింగ్ నిర్వహించి, తల్లిని పోషించే బాధ్యత కుమారులదేనని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారికి సూచించారు. కాగా తల్లి బాధ్యత తీసుకుంటామని వారు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో డివిసి కౌన్సిలర్ టి. పద్మావతి, ఎఫ్ఆర్ఓ రవి, జిపిఓ ప్రశాంత్, ఆర్ఐ శేఖర్, హెడ్ కానిస్టేబుల్ మధు, మల్లయ్య, శ్రీనివాస్, పులి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని మండల స్వర్ణకార సంఘ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ భగవానునికి సభ్యులువిశేష పూజాలు చేసిన అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మూగలసంజీవచారి, కార్యదర్శి తొగిటి గోపి పొలాససింహచారి ముఖ్య సలహాదారులు గన్నవరం గంగాధర్, బెజ్జారపుప్రసాద్, బాజాజీ రమణయ్య లు, ఉపాధ్యక్షులు కదార్ల సాగర్,సింహరాజు సత్యంలు, కదార్ల శ్రీనివాస్, ఉప్పుల బ్రహ్మాచారి,వట్టిమల శ్రీనివాస్, కార్యవర్గసభ్యులు వట్టి మల్ల సుధా కర్, కల్వకోట విక్రం, ఇల్లందులమురళి,అక్కినపల్లి స్వామి, వట్టిమల్ల మురళి, కదార్ల నవీన్, సింహరాజుతిరుపతి, సురేందర్, ఇల్లందులవెంకటేష్ పొలాస నాగరాజు ఎగ్యారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - జీఎంలు నరేంద్ర, కొలిపాక

**సూర్య, సెంటినరీ కాలనీ**



మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్జీ-, ఏపిఎ జిఎంలు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని బుధవారం జి.ఎం కార్యాలయం నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై స్వచ్ఛత ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, ఏపిఏ ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం యం.రామ్మోహన్, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, విభాగాధిపతులు బి.సుదర్శనం, జనార్ధన రెడ్డి, రాజేంద్ర కుమార్, సి.జె.సురేఖ, ఐలయ్య, షబ్బిరుద్దీన్ తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు... జర దేఖో....

### - రైలింగ్ లేని వంతెన తో జాగ్రత్త

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ శివారులోని కెసి క్యాంపు సమీపానగల ఎస్సారెస్పీ బ్రిడ్జిపై రైలింగ్ విరిగిపోయింది. నిత్యం ఈ బ్రిడ్జి పై నుండి అనేక వాహనాలు వెళుతుంటాయి. రీలింగ్ సక్రమంగా లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ప్రాణాల రక్షణ కోసం రైలింగ్ నిర్మించాలని కోరుతున్నారు.

## మాజీ స్పీకర్ శ్రీపాదరావు పై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



మాజీ స్పీకర్ శ్రీపాదరావు పై మాజీ జెడ్పిటిసి పుట్ట మధు ఆరోపణలు చేస్తే సహించేది లేదని మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. శ్రీపాద రావు మంథని నియోజకవర్గ అభివృద్ధి కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ ప్రతినిధిగా ఆ పదవికి వన్నె తెచ్చి దేశంలోనే ఒక గొప్ప స్పీకర్ గా పనిచేశాడన్నారు. మాజీ జెడ్పిటిసి పుట్ట మధు రాజకీయ బిక్ష పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అన్నం పెట్టినోళ్లకే సున్నం పెట్టిన విధంగా పుట్ట మధు వ్యవహార శైలి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసేందుకు అనునిత్యం పనిచేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు ని చూసి ఓర్వలేకనే బడుగు బలహీన వర్గాల ప్రజల్లో చిచ్చు పెట్టేందుకు పుట్ట మధు మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. పుట్ట మధు మరోసారి ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన, అణగారిన వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తే మంథని ప్రజల నుంచి తిరుగుబాటు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ జాతీయ సమైక్య దినోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



17 సెప్టెంబర్ తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని భారత రాష్ట్ర సమితి రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి అమరులకు నివాళులర్పించారు.పీడిత పాలన నుండి తెలంగాణ ప్రజలు విముక్తులై ప్రజాస్వామ్య దేశంలో ఆనాడు సమైక్యమైన సందర్భంగా సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవాన్ని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మొదటగా తెలంగాణ కోసం అమరులకు ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి,టెక్స్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గూడూరు ప్రవీణ్,సెస్ చైర్మన్ చిక్కల రామారావు,అర్బన్ బ్యాంక్ చైర్మన్ రాపల్లి లక్ష్మీనారాయణ,జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య,రవి,గజబింకర్ రాజన్న, బత్తుల వనజ,తదితరులు పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ ఆద్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

**సూర్య - కథలాపూర్**



మండల కాంప్లెక్స్ స్థాయి బాల మీద క్విజ్ పోటీలను బుదవారం మండల కేంద్రంలో నిర్వహించి నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాద్యాయుడు అర్జున్ లు తెలిపారు.ఈ పోటీల్లో పోశాని పేట పాఠశాల ప్రథమ స్థానం, ఎం పి పి ఎస్ ఉట్ పల్లి ద్వితీయ స్థానం, తృతీయ స్థానంలో ఎం పి పి ఎస్ రైజింగ్ స్కూలు గా దుం పేట పాఠశాల నిలిచిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రదానోపాద్యాయులు మామిడి పెల్లి శ్రీనివాస్ రెడ్డి, అల్లె పరమేశ్వర్,రవి కుమార్, బాల కిసాన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**సూర్య, ఇల్లందకుంట**



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాజమల్లు, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి కమలాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కార్యాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## త్రిబుల్ రైడింగ్ పై అవగాహన..సీఐ కృష్ణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



ద్విచక్ర వాహనాలపై త్రిపుల్ రైడింగ్ చేసిన యువకులకు సిరిసిల్ల పట్టణ పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసింది. సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ కృష్ణ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేసిన యువతకు అవగాహన కల్పించారు. యువత జల్సా లకు అలవాటు పడి వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ ను కలిగి ఉండాలని,హెల్మెట్ ధరించాలని సూచించారు. సిరిసిల్ల పట్టణంలో ఎవరు త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని కృష్ణా కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సిఐ కృష్ణ హెచ్చరించారు.ఈరోజు సుమారు 70 త్రిబుల్ రైడింగ్ వాహనాలను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ నిర్వహించి వదిలిపెట్టారు.

## మండలంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య జూలపల్లి**



మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, గ్రామపంచాయతీ కార్యాలయాలు,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ స్వర్ణ,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పద్మజ, పంచాయతీరాజ్ కార్యాలయంలో డిఈ రాజమౌళి,గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు,ప్రత్యేకాధికారులు, మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణలో ప్రజా స్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

## ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ తప్పనిసరి

### - జిల్లా న్యాయ సేవాధికర సంస్థ రాధిక జైస్వాల్

**సూర్య సిరిసిల్ల టౌన్**



ప్రతి సంస్థ లోపల ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఐసీసీ ని ఏర్పాటు చేయడం తప్పనిసరని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని యూని యన్ బ్యాంక్ ప్రధాన శాఖలో న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిఎల్ఎస్ఎ కార్యదర్శి రాధిక జైస్వాల్ మాట్లాడు తూ పని సమయాల్లో మహిళలపై లైంగిక వేధింపులు లేకుండా ఉండేం దుకు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన పనివేళ మహిళలపై లైంగిక వేధిం పుల నివారణ నిషేధం,పరిష్కారం చట్టం-2013 ఫోక్స్ ను వివరించారు.ఈ సదస్సులో యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సూరజ్,సిరిసిల్ల బార్ అసోసియేషన్ కార్యదర్శి తంగళ్ళపల్లి వెంకటి, గవర్నమెంట్ ప్లీడర్ కళ్యాణ్ చక్రవర్తి,లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్,కోశాధికారి వీ ఎం.రమేష్,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## శిల్పకళ, వాస్తుశిల్పి మూలపురుషుడు విశ్వకర్మ

**సూర్య జూలపల్లి**

శిల్పకళ, వాస్తుశిల్పి మూలపు రుషుడు విశ్వకర్మ అని జిల్లా విశ్వకర్మ సేవా సంఘం అధ్యక్షులు భీమోజు సురేంద్ర చారి అన్నారు. మండల కేంద్రంలోని భక్త హనుమాన్ ఆలయ ఆవరణలో మండల అధ్యక్షులు భీమోజు రాజేందర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ పతాకావిష్కరణ చేసి శిల్పకళ,వాస్తు శిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రవ ంలో గ్రామ శాఖ అధ్యక్షులు తాటికొండ వేణు, ప్రధాన కార్యదర్శి అలుబోజు పరంధాములు,కోశాధికారి కంచి శ్రీనివాస్, బెజ్జంకి రమేష్,రాజేందర్, అలుబోజు రాజేందర్, ఉప్పుల నరసింహాచారి, ముమ్మాడి రవి,అలుబోజు విజయ్, లక్ష్మీ నర్సయ్య,బోనాల నందం, కనపర్తి రాజేష్, మల్లేశం, మునిగంటి శోభ తదితరులు పాల్గొన్నారు.



# శిల్పకళ, వాస్తుశిల్పి మూలపురుషుడు విశ్వకర్మ

**- బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

శిల్పకళ, వాస్తుశిల్పి మూలపురుషుడు విశ్వకర్మ అని బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ అన్నారు. బుధవారం రోజున జగిత్యాల జిల్లా సమీకృత భవన సముదాయం లో శిల్పకళ, వాస్తు శిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం చైర్మన్ మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి అనేది కళలు, శిల్పకళ, వాస్తుశిల్పానికి ప్రతీక. ఆయన సృష్టికర్త కాబట్టి,



ఇంజనీర్లు, వాస్తుశిల్పులు, చేతివృత్తులవారు, మెకానిక్‌లు, ఫ్యాక్టరీ కార్మికులు ఈ పండుగను గొప్పగా జరుపుకోవాలని కోరారు. నేటి ఆధునిక ప్రపంచంలో, ఇంజనీర్లు, యంత్రాల రూపకర్తలు, సాంకేతిక నిపుణులు విశ్వకర్మను ఆదర్శంగా భావించాలి. శారీరక శ్రమకు, సృజనాత్మకతకు, వృత్తిపరమైన నైపుణ్యానికి గౌరవం ఇవ్వాలని మన పనిలో విజయం సాధించడానికి విశ్వకర్మ ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ విశ్వకర్మ జయంతి సందర్భంగా, మన జీవితంలో జ్ఞానం, సృజనాత్మకత, శ్రమ యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ. మన పనులు దైవికమైనవిగా, సృజనాత్మకమైనవిగా, సమాజానికి ఉపయోగ పడేవిగా మారాలని విశ్వకర్మను ప్రార్థిస్తూ అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్ లత, బి. రాజా గౌడ్, బిసి సంక్షేమ అధికారిణి జి. సునీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోజనకర సూక్ష్మజీవులపై అవగాహనతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యం

**- ప్రిన్సిపాల్. ఆచార్య. వరలక్ష్మి**

**సూర్య కరీంనగర్**

గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఫర్ ఉమెన్, కరీంనగర్ (ఆటోనమస్)లో అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవం %-% 2025 ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మైక్రోబయాలజీ, బోటనీ, జూవా లజీ విభాగాలు సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. డి. వరలక్ష్మి ప్రధాన అతిథిగా హాజరై, సూక్ష్మజీవులు మన జీవన విధానంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని విద్యార్థులకు వివరించారు. "ప్రకృతిలోని ప్రతి మూలలో సూక్ష్మజీవులు ఉన్నారు. మానవ ఆరోగ్యం, పర్యావరణ సమతుల్యం, పరిశోధనల అభివృద్ధిలో ఇవి కీలకమై ఉన్నాయి" అని ఆమె అన్నారు.గౌరవ అతిథిగా అకాడమిక్ కోఆర్డినేటర్, లైఫ్ సైన్స్ విభాగాధిపతి డా. నల్ల మనోజ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి



ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ "సూక్ష్మజీవులు పరిశ్రమలకు వరంగా నిలుస్తున్నాయి. ఆహార ఉత్పత్తుల తయారీ, మద్యం ఉత్పత్తి, ఔషధాల తయారీ, ఎంజైములు, బయోటెక్నాలజీ ఉత్పత్తులలో వీటి వినియోగం విశేషమైనది. కేవలం హానికరమైనవిగా కాకుండా, సమాజానికి మేలు చేసే సూక్ష్మజీవులను కూడా మనం గుర్తించాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో మైక్రోబయాలజీ ఇన్‌ఛార్జ్ అతియా, ఫ్యాకల్టీ సభ్యులు అనిత, డా. ఆర్. దేవేందర్, తిరుపతి, రమ్య, మౌనిక, కౌర్ తదితరులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.విద్యార్థుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో చార్టు ప్రదర్శనలు, రేస్ పెయింటింగ్, వ్యాసరచన, ఎలోక్యూషన్ పోటీలు నిర్వహించబడ్డాయి. ముఖ్యంగా "ఉపయోగకరమైన సూక్ష్మజీవులు %-% హానికరమైన సూక్ష్మజీవులు" అనే అంశంపై జరిగిన ఎలోక్యూషన్ పోటీలలో విద్యార్థులు చురుకుగా పాల్గొని శాస్త్రీయ అవగాహనను పంచుకున్నారు.అదేవిధంగా బటర్ మిల్క్ ప్రోబయోటిక్,బీట్‌రూట్, అల్లం, సాధారణం పానియాలు తయారు చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, సూక్ష్మజీవుల సమాజానికి చేసే సేవలపై విలువైన సందేశాన్ని అందించారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

**సూర్య ఎండపల్లి**



మండలంలోని అంబర్పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఏఎంసి చైర్ పర్సన్ గుండేటి గోపిక జితేందర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు ప్రత్యేక క్యాంపులో టోపీలో భాగంగా చెవి ముక్కు గొంతు నిపుణులైన వైద్యులు రావడం జరిగింది దానితోపాటు 14 రకాల ఆరోగ్య సూచికల మీద టెస్ట్ లు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ లవ కుమార్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ షమీనా, డాక్టర్ అంజన, డాక్టర్ విజయ్, అలాగే సూపర్వైజర్ మనోరమ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్టాఫ్ నర్సులు సరోజన, విజయ ,సుమలత, ఫార్మసిస్ట్ నజియా, శేఖర్,అలాగే ఆశా వర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విలీనం విమోచనల సాకుతో ప్రజలను దిగ్భ్రాంతులకు గురి చేస్తున్న కాంగ్రెస్ బిజెపిలు

**సూర్య కోరుట్ల రూరల్**



విలీనమా విమోచనమ విద్రోహమా కాంగ్రెస్ పార్టీ ఒక మాట చెబుతు బిజెపి పార్టీ మరొక మాట్లాడుతూ ప్రజలను దిగ్భ్రాంతులకు గురిచేస్తు న్నారు. మాయమాటలు అర్థం కాని ప్రజలు టీఎస్ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి వి అంజయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తను మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు అర్థం కాని రీతిలో ఒకరు విమోచనము అంటూ మరొకరు విలీనము అని అంటూ మరొక పేరుతో విద్రోహం అని కొందరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రభోదాలు పలుకుతున్నారని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఒకరకంగా ప్రచారం చేస్తుంటే, బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండి. వారు మరొక విధంగా చేయాలని. వ్యాఖ్యానిస్తున్నారని, టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వన తడుపుల అంజయ్య అన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్:**

ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు మానకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు.దేశంలో మోడీ హవా కొన సాగుతుందన్నారు. యుగానికి ఒక యుగ పురుషుడు పుడతారంటారు. అతనే నరేంద్ర మోదీ అని చెప్పుకొచ్చారు.మోదీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి చెందిందన్నారు. ఆర్థిక వ్యవస్థ కుదేలైనా తిరిగి గాడిలో పెట్టిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. ప్రజల కోసం,దేశం కోసం ఆలోచన చేసే మోదీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నబోయిన ఓదెలు,జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి, సేవా పక్వాడ మండల కన్వీనర్ అప్పని తిరుపతి, బొంగోని శ్రీనివాస్ రాపాక ప్రవీణ్,మీస రమణయ్య, బాషబోయిన ప్రదీప్ యాదవ్, నందగిరి బలరాం పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**

ప్రజాపాలన దినోత్సవం వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మానకొండూరు పోలీస్ స్టేషన్లో సిఐ సంజీవ్ తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం సుస్థిర ప్రజాపాలనతో సంక్షేమాన్ని పంచుతూ సర్వమతాలను ఆదరిస్తూ శాంతి సామరస్యాలకు ప్రతీకగా నిలిచిందన్నారు.గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఆదర్శవంతమైన పల్లెలు పట్టణాలతో ప్రభవిల్లుతోందన్నారు.ఈ వేడుకల్లో ఎస్.ఐ. స్వాతి,నయాబ్ తహశీల్దార్ సమ్మయ్య, ఎంపీఓ.కిరణ్,ఆర్ఐ.లు, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**

ప్రపంచపు తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా పేరొందిన విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు మానకొండూర్ మండల కేంద్రంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ నందగిరి బలరాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కందిరాజి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్,నాయకులు వంగళ ఆంజనేయులు, రావుల శంకరా చారి, పూసల సాయి కుమార్, వంగళ విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య గంగాధర**




దైవిక వాస్తుశిల్పి, విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని గంగాధర మండలం లోని విశ్వ బ్రాహ్మణులు విశ్వకర్మ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణులు స్థానిక హనుమాన్ ఆలయం నుండి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం వరకు వరకు విశ్వకర్మ చిత్రపటాన్ని శావాపై ఉంచి భక్తిశ్రద్ధలతో, భజన కీర్తనలతో కన్నుల పండువగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు ఎర్రోజు ప్రసాద్, మనమయ సంఘం మండల అధ్యక్షులు బుచ్చయ్య, కొత్తపల్లి సత్యనారా యణ, విశ్వకర్మ ఐక్య సంఘం మండల అధ్యక్షులు పాములపర్తి రవీంద్ర చారితో పాటు కట్ట నరసింపచారి, కనపర్తి శ్రీనివాస్, బెజ్జంకి చంద్రమౌళి, వెగ్గళం కృష్ణ, గాలిపెల్లి గంగాచారి, శ్రీరామోజు మధు, వెగ్గళం ప్రవీణ్, కుంబోజి శంకర్, కొత్తపల్లి దయాసాగర్, శ్రీనివాస్, శ్రీధర్, వేములవాడ గోపాల్, వెంకటస్వామి, పాములపర్తి రామస్వామి, సంతోష్, బ్రహ్మయ్య, శ్రీ రామోజు లక్ష్మణాచారి తదితరులు ఉన్నారు.



## ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ప్రధాని మోదీ

**- జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య కరీంనగర్**

భారత ప్రధాని నరేంద్ర మోది ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా నిలిచారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, దురుశెట్టి సంపత్ ల ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ వైశ్య భవన్లో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, సేవా పక్వాడ కన్వీనర్ ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, సేవా పక్వాడ కో కన్వీనర్ దురుశెట్టి సంపత్ , నాయకులు దూబల శ్రీనివాస్, ఎన్నం ప్రకాష్ , బల్బీర్ సింగ్ , గుజ్జ శ్రీనివాస్ , సిద్ధి సంపత్ , రాజు , తణుకు సాయి, పాదం శివరాజ్, మహిపాల్ రెడ్డి , కైలాస నవీన్ , వినోద్ , అక్షయ్ , గాజుల స్వప్న లతోపాటు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు , పట్టణ బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

**సూర్య, గొల్లపల్లి**



వికసిత భారత్ ధ్యేయంగా పనిచేస్తున్న మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని ధర్మపురి అసెంబ్లీ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం ఆకాంక్షించారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సీనియర్ నాయకులు ఊట్కూరు సత్యనారాయణరెడ్డి, కొక్కు లక్ష్మణ్, భీమ మహేష్, పాదం మహేష్ , పటేల్ ఎలేటి లింగారెడ్డి , జంగిల్ ఎల్లయ్య, గడ్డి పోశయ్య, బైరం నారాయణ, ఎలేటి స్వామి రెడ్డి, సంకటి గంగారాజం, అనుమండ్ల రాఘవరెడ్డి, తాడూరి బ్రహ్మం, చెన్నాడి ఉమామహేశ్వరరావు, వుసికమల్ల సత్తన్న, సాయిని రాజు,సాంబారి శ్రీనివాస్, బరిగెల భూమయ్య , బత్తిని శ్రీనివాస్, చింతకుంట నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జిల్లా స్థాయి

# చేతివ్రాత పోటీల బహుమతుల ప్రధానోత్సవం

**- ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పాలనాధికారి**

**సూర్య కరీంనగర్**

జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థల సహకారంతో కరీంనగర్ జిల్లాస్థాయి చేతివ్రాత పోటీలను ప్రభుత్వ పాఠశాల, కళాశాలల విద్యార్థులకు, ప్రభుత్వ అధికారులకు, ఉపాధ్యాయులకు స్థానిక నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఈ నెల 7వ తేదీన ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. చేతివ్రాతకు దాని పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి కలెక్టర్ పమేలా సత్పతి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు (6 నుండి 10 తరగతులు), ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల కోసం చేతివ్రాత పోటీలను నిర్వహించడం జరిగిందని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాద రావు తెలిపారు. ఈ పోటీలలో



గెలుపొందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు ఈరోజు స్థానిక కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లాస్థాయి అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. కళాశాల, పాఠశాలల విభాగాలలో మొదటి బహుమతి రూ. 5,000/-, రెండవ బహుమతి రూ. 4,000/-, మూడవ బహుమతి రూ. 3,000/-, నాల్గవ బహుమతి రూ. 2,000/-, ఐదవ బహుమతి రూ. 1,000/-, కన్సోలేషన్ బహుమతులు రూ. 500 చొప్పున 5గురు విద్యార్థులకు, ఉద్యోగుల విభాగంలో మొదటి బహుమతి రూ. 5,000/-, రెండవ బహుమతి రూ. 4,000/-, మూడవ బహుమతి రూ. 3,000/-, నాల్గవ బహుమతి రూ. 2,000/-, ఐదవ బహుమతి రూ. 1,500/-, కన్సోలేషన్ బహుమతులు రూ. 1000 చొప్పున 15 మంది ఉద్యోగులకు, మొత్తం మూడు విభాగాల వారికి కలిపి రూ. 66,500/- నగదు బహుమతిని, సర్టిఫికెట్లను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి పమేలా సత్పతి , ఆడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ, మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డి.ఇ.ఓ. యస్. మొండయ్య, పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాఃఎఇ.ప్రసాద రావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, వివిధ మండలాల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, కార్యక్రమ కోఆర్డినేటర్ అభినవ్ దిడ్డి, చేతివ్రాత నిపుణులు,పోటీల న్యాయ నిర్ణేత దిడ్డి.సతీష్, పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, శ్రీకర్, కవితా ప్రసాద్, శర్మిష్ఠ, గోపీకృష్ణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో బుధవారం జరిగిన ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని ఉంటాయి. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు లను పాఠశాల విద్యార్థులు బతుకమ్మలను అందజేసి కోలాటాలతో పూలను జల్లుతూ ఆహ్వానించారు. ఆ తర్వాత ప్రణవ్ బాబుతో కలిసి డాక్టర్ బి. నరేందర్ రెడ్డి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజలకు ముందస్తు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపి మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటారని, పూలతో చేసిన బతుకమ్మను పూజించడం మన సంస్కృతి లో ఒక భాగం అని, చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ఆడపడుచులు బతుకమ్మ పాటలపై ఆడి, పాడతారని తెలిపారు. అలాగే హుజురాబాద్ ప్రజలు చాలా మంచివారని, ప్రతి కార్యక్రమానికి సాదరంగా ఆహ్వానిస్తారని, తమ పాఠశాల స్థాపించిన రెండవ సంవత్సరంలోనే 600 అడ్మిషన్లను పొందామని, మంచి పాఠశాలను ఆదరిస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. వి. ప్రణవ్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుండే కష్టపడి చదవాలని, చిన్న వయసు లోనే తమ కెరీర్ ను నిర్దేశించుకొని ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థినులు, తల్లిదండ్రుల తో కలిసి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, ప్రణవ్ బాబులు బతుకమ్మ పాటలపై కోలాటం నృత్యం చేశారు. ఇటీవల అవుట్ స్టాండింగ్ ఎడ్యుకేషనల్ అడ్మినిస్ట్రేటర్ అవార్డు పొందిన నరేందర్ రెడ్డిని ప్రణవ్ బాబు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ కొల్లూరి కిరణ్, టౌన్ ప్రెసిడెంట్ మేకల తిరుపతి, జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ లావణ్య, మహిళా టౌన్ ప్రెసిడెంట్ యేముల పుష్పలత, మండల మహిళా ప్రెసిడెంట్ రాధ, హనుమాన్ దేవాలయ చైర్మన్ శంకర్, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌పై అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఈ రోజు ప్రత్యేక సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. సైబర్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, అధ్యాపక బృందానికి వివిధ సైబర్ మోసాలపై విపులమైన అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు రోజురోజుకీ పెరుగుతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, తాము మాత్రమే కాకుండా ఇతరులను కూడా అవగాహన పరచాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో దాదాపు 300 కు పైగా విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల విద్యార్థులు, కళాశాల బృందం సంతోషం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ అనిల్, సిబ్బంది సంజీవ్, అరుణ్, మాధవి, రవి, వసీం




అక్రమ్ పాల్గొన్నారు. సైబర్ మోసాలకు గుర్తైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయవచ్చని లేదా www. cybercrime. gov. in వెబ్‌సైట్‌లో నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా మీ ప్రాంతం లేదా విద్యాసంస్థలో సైబర్ అవగాహన కార్యక్రమం కావాలను కుంటే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, కరీంనగర్ను నేరుగా సంప్రదించవచ్చని లేదా +91 87126 65866 నంబర్‌కు కాల్ చేయవచ్చని సూచించారు.

## ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి**

**సూర్య చందుర్తి**

తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను చేపడుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని చందుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటీ రామస్వామి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ బస్టాండ్ ఆవరణలో గల రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా బుధవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షులు చింతపంటీ రామ స్వామి జాతీయ పతాకావిష్కరణ చేసి పార్టీ శ్రేణులతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వ్యక్తులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని కాంగ్రెస్ ప్రభు త్వం వచ్చాక తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వము అహర్నిశలు కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేదవాడి అభివృ ద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్లు కత్తి శంకర్, మర్రి కృష్ణ, ఇందూరు మదు, సాయి, ఈసారి శ్రీనివాస్ నాయకులు పులి సత్యం, ఏగోలాపు శ్రీనివాస్, బాణాల రవీందర్ రెడ్డి సొంతపూరి బాలు, దూది శ్రీనివాస్ రెడ్డి, దేవస్వామి , ప్రసాద్, మల్లేశం, అజయ్, శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**సూర్య, వీణవంక**



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాలను వీణవంక మండల కేంద్రంలోని పలు కార్యాలయాల్లో జెండా ఆవిష్కరించి నిర్వహించారు. వీణవంక తహశీల్దార్ కార్యాలయంలో అనుపమ రావు, ఎంపిడివో ఆఫీసులో శ్రీధర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఆవుల తిరుపతిలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణి కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలోనే అత్యంత కీలకమైందని, బానిస పాలన నుంచి విముక్తి జరిగిందని అన్నారు. వేలాది మంది త్యాగాల ఫలితంగా నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగిందన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి

**- శ్రీనివాసచార్యులు**

**సూర్య రామడుగు**



ప్రపంచీకరణ భారతీయ సంస్కృతిలో ప్రాచీన యంత్ర, వాస్తు నిపుణుడు పంచ దేవశిల్పి స్వర్గలో కానీ ద్వారకా నగరాన్ని పాండవుల మాయ సభ ప్రాచీన విశ్వ ప్రపంచీకరణ యంత్రాల రూపశిల్పి అనేక కట్టడాలను సృజనాత్మక నిర్మాణానికి ప్రతీక శిల్పకళ యంత్ర సృష్టికర్త శిల్పకళ ప్రసిద్ధుడు దేవ శిల్పి శ్రీశ్రీశ్రీ భగవాన్ విశ్వకర్మ జయంతిని పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వ్యాపారి సామాజికవేత ఎం శ్రీనివాస్ కుమార్ ఆచార్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందించిన గౌడ సంఘం ప్రతినిధులు

**సూర్య జగిత్యాల**



సెప్టెంబర్ 24వ తేదీన గౌడ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపనకు హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు గౌడ సంఘం ప్రతినిధులు ఆహ్వాన పత్రిక అందించారు. గౌడ పారిశ్రామిక సహకార సంఘం, వనదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మోతే, తిమ్మాపూర్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ జన్మదిన వేడుకలతో పాటు విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం అని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రధాని మోడీ జన్మదిన సందర్భంగా వేములవాడలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కోనరావుపేట మండల బిజెపి నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టే రామచంద్రం, జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి సురేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షుడు పర్షరాములు, చీకటి మధు, సుధాకర్, వెంకటి, మోహన్, శ్రీనివాస్, తిరుపతి,శంకర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్ బాబు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని శ్రీరాముల పేట గ్రామానికి చెందిన మేడగోని శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా బుధవారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ బాబు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే చల్లూరు గ్రామానికి చెందిన అబ్దుల్ అఖిల్ బిజెపి కార్యకర్త గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ప్రణవ్ వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, సాహెబ్ హుస్సేన్, సతీష్ గౌడ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మణ్, మధుసూదన్, ఉపేందర్ రెడ్డి, మల్లారెడ్డి, మాసాడి చొక్కా రావు, జగన్ రెడ్డి, ఎల్లవేన సదయ్య, సోహెల్, కార్తీక్, సమ్మయ్య, నసీరుద్దీన్ తదితరులు వున్నారు.

# సమాచారం ఇచ్చిన ఎంపిల పేర్లు బయట పెట్టాలి

## - ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ప్రణవ్ బాబు సవాల్

**సూర్య, హుజురాబాద్**




ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపికి మద్దతు ఇచ్చిందని చెబుతున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆయనకు సమాచారం ఇచ్చిన ఎంపిల పేర్లు బయటపెట్టాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు సవాల్ విసిరారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఒక్కసారిగా తాను గొప్ప పేరు రావాలని కోరుకుంటాడని, అందువల్లనే అర్థం, పర్థం, ఆధారాలు లేని ఆరోపణలు చేస్తుంటాడని అన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు ఎంపిలు బిజెపి అభ్యర్థికి ఓటు వేశారని, ఆ విషయంలో సిఎం రేవంత్ రెడ్డికి సంబంధం ఉందని అనేక ఆరోపణలు చేసిన కౌశిక్ రెడ్డి తనకు సమాచారం ఇచ్చిన వారి పేర్లు బయట పెడితే బాగుంటుందని అన్నారు. తెలంగాణ భవన్ లో కౌశిక్ రెడ్డి ప్రెస్ మీట్ అంటే హైదరాబాద్ విలేకరులు నవ్వుకుంటున్నారని, ఆయన పసలేని మాటలు, వాస్తవాలు కావని, ఆధారాలుంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కల్వకుంట్ల కవితలు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఒప్పుకుంటుండగా, కౌశిక్ రెడ్డి మాత్రం ఏదేదో మాట్లాడుతున్నారని అన్నారు. పశువుల కుంభకోణంలో ఈడి విచారణ, ఫార్ములా ఈ రేసులో ఈడీ విచారణ జరుగుతున్న సందర్భంలో ప్రజల అటెన్షన్ ను డైవర్షన్ చేయడానికి కౌశిక్ రెడ్డి అర్థంలేని ఆరోపణలు చేస్తూ ఉంటాడని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పై ఏది పడితే అది ఆరోపణలు చేయడం కౌశిక్ రెడ్డికి అలవాటని, కాంగ్రెస్ లో కమిటిలు లేవని ఆరోపిస్తున్న కౌశిక్ రెడ్డిని పార్టీని బాగు చేసుకో ముందు మా అంతర్గత విషయాలు నీకెందుకని ఘాటుగా ప్రశ్నించారు. మా పార్టీ పనిచేసే వారికి పదవులు కట్టబెడతాయని, అవన్ని టిపిసిసి అధ్యక్షులు, ఇతర పెద్ద నాయకులు చూసుకుంటారని, బిఆర్ఎస్‌లో రాజుకున్న కుంపటిని ఎలా చల్లారుస్తారో వారు ఆలోచించుకుంటే బాగుంటుందని అన్నారు. ఇంతకాలం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పేపర్ అటెన్షన్ ఫోబియా ఉందనుకున్నాము కానీ,కౌశిక్ రెడ్డికి సైజో ఫేర్నియా అనే మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు ఉందని అన్నారు. ఉన్నది లేనట్టు ఊహించుకోవడం, సొంతగా ఆలోచన చేయలేకపోవడం, ఇవన్ని ఆ వ్యాధి లక్షణాలని, ఎమ్మెల్యే వైద్య చికిత్సలు జరుపుకోవాలని ప్రణవ్ బాబు సలహా ఇచ్చారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అభివృద్ధి గురించి మాట్లాడాలని, అనవసర విమర్శలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరంతరం చెప్పిన పని చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మోతే తిరుపతి, సొల్లు బాబు, హనుమాన్ దేవాలయ చైర్మన్ కొలిపాక శంకర్, పొన్నగంటి మల్లయ్య, యేముల పుష్పలత, ఆలేటి సుశీల, దేవిక, నాంపల్లి తిరుపతి, బిక్షపతి, అప్సర్, మిడిదొడ్డి రాజు, కాళీద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలో తెలం గాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో పూర్ణచందర్ రావు, తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, వ్యవ సాయ మార్కెట్ లో చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, ఎం ఆర్ సి కార్యాలయం లో ఎంఈఓ సిరిమల్లె మహేష్, స్థానిక పోలీసు స్టేషన్ లో ఎస్సై వెంకటేష్, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ శ్రీనివాస్, వ్యవసాయ కార్యాయలంలో మండల వ్యవసాయాధికారి నాగార్జున, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ అనుముల పోచయ్య, కస్తూర్బా పాఠశాలలో ఎస్ఓ శ్రీదేవి, ఐకెపి కార్యాయలంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు తూండ్ల మౌనిక, పశువైద్య కేంద్రంలో పశు వైద్యులు గండు సురేష్, స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ ఆరిఫ్ హుస్సేన్, మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయ జెండాలను ఎగురవేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, ఏపీవో మంజుల, డిప్యూటీ తాహసిల్దార్ గర్రెపల్లి శంకర్, సూపరిండెంట్ శ్రీధర్,ఆర్ ఐ లు నిహారిక, ఆలీ, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి, సీఈవో కొల్లేటి శ్రీనివాస్, మార్కెట్ కార్యదర్శి ప్రేమ్ కుమార్,నాయకులు పొన్నమనేని దేవేందర్ రావు,సబ్బని రాజమల్లు, బంగారు రమేష్,మాదాసి సతీష్, పోట్యాల మొండయ్య, అరెల్లి రమేష్, అల్లం దేవేందర్, రానవేన శ్రీనివాస్, సొన్నాయి టెంకం శివరామకృష్ణ, చలిగంటి రామచంద్రం, జిన్నా రామ చంద్రారెడ్డి, ఎనగంటి రవి, ద్యాగేటి రామచంద్రం, ఉప్పుల శ్రావణ్ కుమార్, ఏ ఈ వో లు,సింగిల్ విండో డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ పోలో తోనే తెలంగాణకు విముక్తి

- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకం
- దేశానికి స్వాతంత్రం వచ్చిన 13 నెలలకు విముక్తి
- మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ తిరుపతి రెడ్డి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన ఆపరేషన్ పోలోతో తెలంగాణ రాష్ట్రా నికి విముక్తి కలిగిందని, ఎన్నో రోజుల పోరాట ఫలితాన్ని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా సెప్టెంబర్ 17ను నిర్వహించుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డిలు అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తెలంగాణ ప్రజా పాలన విమోచన దినోత్సవ సందర్భంగా చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మార్కెట్ కార్యదర్శి ప్రేమ్, శ్రీరాంపూర్ పిఏసిఎస్ సీఈఓ కొల్లేటి శ్రీనివాస్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, ఓదెల ఆలయ కమిటీ ధర్మకర్తలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఎస్ ఎఫ్ జి క్రీడల్లో మెరిసిన సన్‌షైన్ స్కూల్ విద్యార్థులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలంలో నిర్వహించిన ఎస్ ఎఫ్ జి క్రీడల్లో సన్‌షైన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ సాధించారు. అండర్-14 గర్ల్స్ కబడ్డీ జట్టు మండల స్థాయి విజేతగా నిలిచి పెద్దపల్లిలో జరిగిన జోనల్ స్థాయి క్రీడలకు విద్యార్థులు అర్హత సాధించారు. జట్టు ప్రదర్శించిన ఐక్యత, పోరాట పటిమ ప్రేక్షకులు, నిర్వాహకులను ఆకట్టుకుంది. అదేవిధంగా 8వ తరగతి విద్యార్థి చందు 600 మీటర్ల పరుగులో అద్భుత ప్రతిభ చూపించి జిల్లా స్థాయికి ఎంపిక కాగా, మరియు అక్షయ అండర్-14 గర్ల్స్ కబడ్డీలో తన శ్రేష్ఠతను ప్రదర్శించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.సన్ షైన్ స్కూల్ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లోనూ ప్రతిభ చాటుతున్నారని మరోసారి నిరూపించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ విద్యార్థులను అభినందిస్తూ, క్రీడలు విద్యార్థుల జీవితంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అవి ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని పేర్కొన్నారు.విద్యార్థులు ఎప్పుడూ ముందుకు వచ్చి పోటీలలో పాల్గొని, బహుమతులు సాధించి తమ పాఠశాల, తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని సూచించారు. అంతే కాదు, ఈ సర్టిఫికెట్లు భవిష్యత్తులో ఉన్నత విద్యా, ఉద్యోగ అవకాశాలకు ఎంతగానో ఉపయోగపడతాయని గుర్తు చేశారు.ఆయనతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు నరేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించేలా అవకాశాలు కల్పించేందుకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని పాఠశాల యాజమాన్యం పేర్కొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో సిఐ సుబ్బారెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తహాశీల్దార్ రాకేష్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రమేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ మినుపాల ప్రకాష్ రావులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## పూర్వ విద్యార్థులే పాఠశాలకు తరగని నిధి

- అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం.షేక్

**సూర్య ధర్మారం**



పూర్వ విద్యార్థులే పాఠశాలకు తరగని నిధి అనీ, పూర్వ విద్యార్థులు పాఠశాల వసతుల కల్పనలో తమవంతుగా సహకారం అందించటం అభినందించదగ్గ విషయం అని ప్రశంసించారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో బుధవారం రోజున ఇదే పాఠశాలలో 1995 నుండి 2000 సంవత్సరాల్లో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చి పాఠశాలలోని 95 మంది విద్యార్థులకు పదివేల రూపాయల విలువైన టై, బెల్ట్స్, ఐడెంటిటీ కార్డులు జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి. ఎం. షేక్, మండల విద్యాధికారి ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే ఫార్మాటివ్ అస్సెస్మెంట్ టెస్ట్‌లో ప్రతీ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన విద్యార్థులకు నేమ్ బ్యాడ్జిలను అందించారు.ఈ సందర్భంగా షేక్ మాట్లాడుతూ బాల్యంలో తాము చదువుకున్న పాఠశాలను మరవకుండా పాఠశాల పై ప్రేమతో ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కొరకు టై,బెల్ట్స్, ఐడెంటిటీ కార్డులు బహుమతిగా అందించటం అభినందనీయమన్నారు.ఎన్ చాంపియన్ పాఠశాలగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు సరిత,ఏ ఏ పి సి ఛైర్ పర్సన్ ఏలేటి పద్మ,మాజీ సర్పంచ్ బద్దం సుజాత, ఉపాధ్యాయులు గంద్రాతి శ్రీలత, అనుమల్ల శారద,చెక్కపల్లి అరుణశ్రీ, పూసాల స్రవంతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎదుల్ల ప్రేమ్ సాగర్,తల్లిదండ్రులు జిల్లెల సతీష్, ఎదుల్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతి


**సూర్య-సుల్తానాబాద్**



శ్రీశ్రీశ్రీ విరాట్విశ్వకర్మ భగవానుని జయంతిని పురస్కరించుకొని ఆదివారం బ్రహ్మశ్రీ చిలుమోజు, వీరనారాయణ చార్యులు ఆధ్వర్యంలో స్థానిక వేణుగోపాల స్వామి ఆవరణలో విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ జయంతి వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చిలుమోజు వీరాచార్యులు విశ్వకర్మ పతాకావిష్కరణ చేసారు.ఈ కార్యక్రమంలో పూసాల ఆంజనేయులు, దాసోహం వెంకటేశ్వర్లు, దాసోహం ఆంజనేయులు, జూపాక కుమారస్వామి, శ్రీమంతుల సదానందం, శ్రీమంతుల సంపత్, వెల్దిగోపాల్, లక్ష్మీనారాయణ, కృష్ణమాచారి,చంద్ర సేన చారి, సత్యనారాయణ, వెంకటాచారి, రమేష్, సంతోష్, గోపి, వెంకట చారి,అనిల్, అబ్బోజి రాజనందం, రాములు, సుదర్శనం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న నాయకులు

**సూర్య, వీణవంక**



కమలాపూర్ మండలం గోపాల్ పూర్ (గుంటూరుపల్లి) గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఇంద్రాసేనా రెడ్డి మాతృమూర్తి దశదిన కర్మ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వీణవంక మండల పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, మాజీ జడ్పిటిసి ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 60 ఏళ్లుగా వైద్య 'సేవ'లు

**- మహిళల కోసం విహెచ్‌పి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రంకు కుట్టు మిషన్‌లు అందజేత**

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి పట్టణంలో 69ఏళ్లు గా సుభాష్ నర్సింగ్ హోమ్‌లో డా.తంగేడ వెంకటేశ్వర రావు వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో, ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కేంద్రంలో ఉచితంగా మహిళలకు కుట్టు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా డా.టి వెంకటేశ్వర రావు తమ వంతు సహాయంగా రెండు కుట్టు మిషన్‌లు



విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రంలో మహిళలకు అందజేశారు. అనంతరం డాక్టర్ వెంకటేశ్వర రావును శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మహిళలు అంకిత భావంతో పనిచేసే స్వయం కృషితో రాణించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హిందూ ధర్మం సనాతన ధర్మం పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు స్వరూప్ కిరణ్ గౌడ్, కార్యదర్శి నాగులమల్యాల సత్యం, కొండపాక శ్రీనివాసాచార్యులు,మురళి మోహన్, బొమ్మకంటి రవి, గాజర్ల సతీష్ చంద్ర, కారుకూరి సుధాకర్, తారభాయి, మూల కవిత, శ్రీవాణి రెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ జెండా ఆవిష్కరణ...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని తుర్కల మద్దికుంట గ్రామంలో విశ్వకర్మ యజ్ఞణ మహోత్సవ సందర్భంగా విశ్వకర్మ జండా ఆవిష్కరణ విశ్వకర్మ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అద్యక్షులు భీమోజు సురేందర్ చారి, బీసీ సంఘం అద్యక్షులు శ్రీమాన్,అధ్యక్షులు చెల్లోజు సుదర్శనం, వైస్ ప్రెసిడెంట్ చెల్లోజు తిరుపతి, క్యాషియర్ శ్రీరామోజు సతీష్ ఉపాధ్యక్షులు గడ్డం సుదర్శన్,చెల్లోజు రాజేశం చెల్లోజు సత్యనారాయణ డాక్టర్ ఎర్రోజు ముకుందం ఎర్రోజు సాంబయ్య విశ్వకర్మ యువత మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా పక్వాడ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల బీజేపీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన సేవా పక్వడా జిల్లా కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, కో కన్వీనర్లు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కాసగోని నిర్మల, మండల కన్వీనర్లు ఉషన అన్వేష్ యాదవ్, ఎల్లెంకి రాజుల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ సౌజన్యంతో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరం బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మీస అర్జున్ రావు, కడారి అశోక్ రావు, సౌదరి మహేందర్ యాదవ్, కామని రాజేంద్రప్రసాద్, చింతల లింగా రెడ్డి,రఘుపతి రావు, చాతరాజు రమేష్,గుంటి కుమార్, కోట నాగేశ్వర్, కొల్లూరి సంతోష్ కుమార్, కందునూరి కుమార్,గుడ్ల వెంకటేష్, సతీష్, చిట్టవేని సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**



బుధవారం ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా 8వ కాలనీ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ. తెలంగాణలో గడీల పాలనకు తెరదించి, ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని, ప్రతి నిర్ణయంలో ప్రజల కోణం ప్రతిబింబించేలా, పారదర్శక ప్రజా పాలన అందిస్తున్నారు. యువత ఆకాంక్షలు నెరవేరుస్తూ, తెలంగాణ ప్రజలకు ప్రజాస్వామ్య పరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగంటి శంకర్, సాట్ల సదానందం, మార్క రాజు, దేవనపల్లి చక్రపాణి, మల్లారెడ్డి తిరుపతిరెడ్డి, అనుము రాములు, సారయ్య నాయక్, మోతుకు అవినాష్, పూజారి రాకేష్, మేకల అజయ్, జి. రమేష్, గఫూర్, మారుపాక ఓదెలు, నాగవెల్లి శంకర్, గోనె రాజయ్య, కార్తీక్, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అణచివేత నుంచి విముక్తి పొందిన రోజు

**- ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



హైదరాబాద్ సంస్థానాధీశుడు 7వ నిజాం నవాబ్ ఉస్మాన్ అలీ ఖాన్ నుంచి హైదరాబాదును విముక్తి చేసిన సందర్భంగా ఈరోజు ప్రజాపాలన దినోత్సవం (తెలంగాణ విమోచన దినోత్సవం) జరుపుకుంటున్నామని, ఇది అణచివేత నుంచి విముక్తి అయిన రోజు అని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అన్నారు. బుధవారం ఆయన పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం సైనిక చర్యకు తలొగ్గి అప్పటి నిజాం నవాబ్ హైదరాబాద్ సంస్థానాన్ని ఇండియన్ యూనియన్లో విలీనం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పటి హైదరాబాద్ సంస్థానంలో ప్రజలు తీవ్ర అన్యాయానికి, అణచి వేతకు గురయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సురేష్ కుమార్, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యవర్గంలో సుల్తానాబాద్‌కు పెద్దపీట

**సూర్య - సుల్తానాబాద్**





నూతనంగా ప్రకటించిన భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యవర్గంలో జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి సుల్తానాబాద్ నాయకులకు ప్రధాన పదవులు కట్టబెట్టారు. ముందునుండి బీజేపీ పార్టీలో అంకింత భావనతో పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న నాయకులను గుర్తించిన జిల్లా అధిష్టానం కీలక పదవులు అప్పజెప్పారు. సీనియర్ నాయకులు కడారి అశోక్ రావుకు జిల్లా ప్రధాన కార్యదర్శిగా, సౌదరి మహేందర్‌కు జిల్లా ఉపాధ్యక్షులుగా, కామని రాజేంద్ర ప్రసాద్ కు జిల్లా కోశాధికారిగా, బి.వనజకు కార్యాలయ కార్యదర్శిగా నియమించారు. తమ నియామకాలకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావుకు, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డిలకు అశోక్ రావు, మహేందర్, రాజేంద్ర ప్రసాద్, వనజలు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.

## ఇన్చార్జి కార్యదర్శిని సన్మానించిన గ్రామస్తులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామపంచాయతీ ఇంచార్జి కార్యదర్శిగా విధుల్లో చేరిన కిరణ్ ను బుధవారం గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ప్రజలకు అందుబాటులో ఉండి పంచాయతీ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్, ఉయ్యాల శ్రీధర్, కేక్కర్ల తిరుపతి, పుల్లూరి సాగర్, మూల సంధిఫ్, చల్ల స్వామి, అంకుశావలి, పులి రవి, నరెడ్ల కృష్ణ, కోమల్ల సంతోష్, పుల్లూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణలో 3.25 టిఎంసిలు

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్ లోకి ఒక పంపు ద్వారా నీటి ఎత్తిపోత కొనగుతుంది. 3.5 టిఎంసిల సామర్థ్యంగల రిజర్వాయర్‌లో 3.25 టిఎంసి నీరు మళ్ళీ చేరుకుంది. మిడ్ మానేరు నుండి 3200 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయగా, 11వ ప్యాకేజిలోని రంగనాయక రిజర్వాయర్ కు 3300ల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. బుధవారం నీటి నిల్వ పెరిగడంతో నిండు కుండలా మారింది.

## ఎమ్మెల్యేను కలిసిన తడగొండ కాంగ్రెస్ నాయకులు

**సూర్య బోయినపల్లి**



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును బుధవారం గంగాధర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తడగొండ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు తడగొండ గ్రామ సమస్యలు అభివృద్ధి పనులపై తెలిపారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఎలాంటి సమస్య లేకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ హుస్సేన్, చేపూరి లచ్చయ్య, ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు రేండ్ల గంగరాజు తదితరులు ఉన్నారు.

## "కొండూరు"కు ఘన స్వాగతం

**సూర్య గంభీరావుపేట**



హిమాచల్ ప్రదేశ్ లోని సిమ్లాలో జాతీయ సదస్సులో న్యాప్స్ కాప్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పాల్గొని బుధవారం గంభీరావుపేట సింగిల్ విండో కార్యాలయానికి రావడంతో పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణ రావు, నాయకులు వెంకట్ యాదవ్, లింగం యాదవ్ ఎగదండి స్వామి రాజేందర్ ఏడబోయిన రాజు ముచ్చర్ల మల్లేశం వహిద్ బండ రమేష్ ఆనందం రవి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి పోలీస్ స్టేషన్లో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై జె రమేష్ ఆధ్వర్యంలో బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవాన్ని పోలీస్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ పతాకావిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులది కీలకపాత్ర అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా పిఎం నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**- బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలను తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతి నిధులు దేవసాని కృష్ణ ప్రసాద్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తోట్ల మల్లేష్ యాదవ్ నాయకులు గంట అశోక్ ఎలేందర్ నాగరాజుగౌడ్ పత్తి స్వామి రాజేందర్ రెడ్డి సర్వోత్తం డాక్టర్ సత్యనారాయణ కిషన్ రావు శ్రీని-వాస్ శ్రీనివాస్ చారి నర్సింలు దేవరాజ్ పూల్య నాయక్ చంద్రం బాలయ్య దేవేందర్ యాదవ్ దేవేందర్ నాయక్ శ్రీనివాస్ రాజు రెడ్డి రమేష్ రాజు శ్రీనివాస్ స్వామి నవీన్ రాజేష్ అనిల్ పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో హెూమ యజ్ఞం

**సూర్య రామడుగు**

కొత్తపల్లి మండలం రేకుర్తి విజయపురి కాలనీలో శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి సంఘ భవనంలో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పలువురు దంపతులచే హెూమగుండం నిర్వహించారు. అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి సంఘం అధ్యక్ష కార్యదర్శులు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పుట్ట మధు ప్రాణ రక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

## - పుట్ట మధు కోసం ప్రాణ త్యాగాలకు సైతం బీఆర్ఎస్ నాయకులు సిద్ధమే

## -మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు బీఆర్ఎస్ నాయకుల ఆందోళన

**సూర్య, సెంటినరీ కాలనీ**



మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధు కు ప్రాణహాని ముప్పు పొంచి ఉందని బీఆర్ఎస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మంథనిలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఇంటిపై కాంగ్రెస్ నాయకుల ముట్టడిని నిరసిస్తూ కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ... మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కు ప్రాణహాని పొంచివుందని ఆయనకు ఏమైనా జరిగితే అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం, మంథని ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట్ లో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్, ఏఐవైఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 15న రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కలిసి ప్రారంభించారన్నారు. అంతకు ముందు రాత్రి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుతో ఎలాంటి సంబంధం లేని కొందరు వ్యక్తులు అంబేద్కర్ విగ్రహానికి ఉన్న ముసుగును తొలగించి దండలు వేసి అనైతిక చర్యకు పాల్పడ్డారని ఆరోపించారు. పెంచికల్ పేట్ లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అధికార పార్టీ నాయకులు అడుగడుగున అవంతరాలు సృష్టిస్తూ పోలీసులు ఆంక్షలతో ఇబ్బందులు సృష్టించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు ఆంక్షలు.. 144 సెక్షన్లు పెట్టే ఆలోచన చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడైనా పుట్ట మధు ఇంటిని ముట్టడించడలాంటి చర్యకు పూనుకోవడం అధికార పార్టీ అహంభావానికి నిలువెత్తు నిదర్శమని, అధికార కాంగ్రెస్ పార్టీ చర్యలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సంసిద్ధమవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, మండల మహిళ అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి,కమాన్ పూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చిందం తిరుపతి, కమాన్ పూర్ మాజీ ప్రజాప్రతినిధులు రాచకొండ లక్ష్మీ-రవి, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, కొట్టె భూమయ్య, గుర్రం లక్ష్మీమల్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు , అన్ని గ్రామ పంచాయతీలలో,నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ రెడ్డి, తహసీల్దార్ వరలక్ష్మీ, ఆయా శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాడుబడిన బావితో కాలనీవాసుల తిప్పలు

### - పూడ్చివేయాలని డిమాండ్

**సూర్య,కోనరావుపేట**



కోనరావుపేట మండలం కనగర్తిలో పాడుబడిన బావితో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు బావి పూర్తిగా నిలవడంతో బావిలోని మురికి నీరు నిత్యం వాడుకునే నీళ్ల కుండీలోకి చేరుతుందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. కనగర్తి గ్రామంలోని మూడవ వార్డులో పాడుబడిన భావి ఉంది. ఈ బావిలో గత కొన్నేళ్లుగా చెత్త చెదారం వేయడంతో వర్షపు నీటితో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతుందని, మురికినీరు ఇళ్లలోని నీళ్ల కుండీలోకి వస్తున్నాయని, ఎన్నిసార్లు నీటిని తోడేసిన మురికి నీరే వస్తుందని వాపోయారు. గత రెండు మూడు రోజులుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే పాడుబడిన బావిని పూడ్చాలని మహిళలు డిమాండ్ చేశారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు రామగిరి మండలం సెంటినరీ కాలనీలో తెలంగాణ విమోచన దినం, తెలంగాణ ఉద్యమకారుల పోరం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. అమరవీరుల స్థూపానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కదారా కళాధర్ రెడ్డి, ఉత్తర తెలంగాణ కన్వీనర్ బత్తుల శంకర్, మల్లేశ్వరి, లక్ష్మీనారాయణ, ఉద్యమ కారులు చేరాలు, సారయ్య, తిరుపతి, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు.

**సూర్య, చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక రాజీవ్ గాంధీ బస్టాండ్ ఆవరణలో చందుర్తి మండల బిజెపి అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను బుధవారం రోజున మండల బిజెపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేసుకొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మార్తా సత్తయ్య,సీనియర్ ఉప అధ్యక్షులు లోకోజీ సతీష్, , మండల ప్రధాన కార్యదర్శి షిరిడి మల్లేశం, సీనియర్ నాయకులు చిలుమల హనుమాయ చారి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చింత కుంట సాగర్, పతి పాక శ్రీనివాస్, ఎగుమంటి శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి, ఎడమల శ్రీనివాస్ రెడ్డి, తీపి రెడ్డి మనోహర్ రెడ్డి, మండల కార్యదర్శి కొక్కుల నరేష్,మర్రి రాజు, కూసంబ లింగరావ్, చింతకుంట గంగాధర్, తిరుపతి నాయక్, శ్రీనివాస్, పందిరి సురేష్ , మహేష్ గాలి పెల్లి వేణు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి.

### - పల్లే దవఖాన వైద్యాధికారి కట్ట రమేష్.

**సూర్య, ఇల్లంతకుంట**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రామ్ని రాష్ట్ర హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ రాజన్న సిరిసిల్ల ఆదేశాల మేరకు గాలి పల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్/పల్లె దవాఖాన లో వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పల్లే ధవఖాన వైద్యాధికారి కట్ట రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ కట్ట రమేష్,ఏఎన్ఎం కవిత, ఆశాలు భారతి ,సరిత ,లక్ష్మి ,వైద్య సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

**సూర్య, చందుర్తి**




చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ భూపతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధా, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్, వివిధ గ్రామాలలోని గ్రామపంచాయతీలలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు పతాకావిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా శాఖల సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారాయి అమ్మిన వ్యక్తి జైలుకు

**సూర్య ముత్తారం**



నాటు సారాయి సమ్మిన వ్యక్తి జైలు. తహశీల్దార్ ఎదుట నాటుసారాయి విక్రయదారుల బైండోవర్. ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన పందుల దేవమ్మ గతంలో నాటు సారాయి అమ్ముతూ పలుమార్లు పట్టుబడిన తర్వాత తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగినది. అయినప్పటికీ మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడటంతో తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేయగా జరిమానా కట్టకపోవడంతో కరీంనగర్ జైలుకి పంపడం జరిగింది. అదవి శ్రీరాంపూర్, పోతారం, మైదంబండ, ఖమ్మంపల్లి, కేశనపల్లి, పారుపల్లి గ్రామాలలో గతంలో నాటు సారాయి అమ్ముతూ కట్టుబడిన వ్యక్తులు గాదం కొమరయ్య, బండ రాధమ్మ, ఉట్ల ఓదెలు, సుందిళ్ల శంకర్, కలవేన సాయమ్మ, దుగ్యాల శ్రీలత, చొప్పరి స్వామి లను తహశీల్దార్ ఎదుట ఒక లక్ష రూపాయల జరిమానాకి ఒక సంవత్సర కాలం పాటు బైండోవర్ చేయనైనది. ఎవరైనా నాటు సారాయి తయారీ, అమ్మకాలు, రవాణా చేస్తూ పట్టుబడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రాకేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్, సిబ్బంది శ్రీనివాస్, మహేందర్, నిరంజన్, వసంత, రవి పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడిన రోజు మరువలేనిది.

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడిన రోజు మరువలేనిదని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) %ఽ% చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్(ఐఆర్ టిఎస్) అన్నారు. సింగరేణి భవన్ లో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) %ఽ% చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ ప్రజా పాలన దినోత్సవ జెండాను ఆవిష్కరించారు.

## మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా కోలల పంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామంలోని కోలాటం బృందాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలే శివప్రసాద్ ఆధ్వర్యంలో వారి సొంత ఖర్చులతో స్థానిక కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా మహిళ కోలాటం బృందాలకు కోలలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి తల్లిదండ్రులు బాల చంద్రమ్మ-ఐలయ్యల జ్ఞాపకార్థం గ్రామంలోని మహిళలందరికి కోలలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.కోలలను పంపిణీ చేసిన శివప్రసాద్ ను మహి ళలు, నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడి అశోక్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముస్కు మధుకర్, గుడ్ల శ్రీనివాస్, అనుముల రాజిరెడ్డి, బక్కల రామన్న, చీర ఓదెలు, కూన సతీష్, జాల్ల రాజ్ కుమార్, నోముల శ్రీనివాస్, జంగిలి రాజేష్, గుడ్ల నరేష్, బందారి సంపత్, గుడ్ల సతీష్, జంగిలి కుమార్ , గాజుల రాజేందర్, జంగిటి రాజయ్య, పోలోజు శ్రీనివాస్, సుంకరి కట్టయ్య,సుంకరి మల్లయ్య , జంగిలి కుమార్, అధిక సంఖ్యలో మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారామే లక్ష్యం

### - సిజిఆర్ఎఫ్2 నిజామాబాద్ జిల్లా చైర్మన్ ఈ నారాయణ

**సూర్య గంభీరావుపేట**



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారమే లక్ష్యమని సిజిఆర్ఎఫ్ 2 నిజామాబాద్ జిల్లా చైర్మన్ ఈ నారాయణ అన్నారు. గంభీరావు పేట మండల కేంద్రంలోని షాదీఖానాలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. సిరిసిల్ల పరిధిలో ఉన్న గంభీరావుపేట వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట ముస్తాబాద్ మండలాల విద్యుత్ వినియోగదారుల నుండి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యుత్ హై వోల్టేజ్ లో వోల్టేజ్ సమస్యలు, మీటర్ సమస్యలు, విద్యుత్ బిల్లుల సమస్యలు, కొత్త సర్వీసులు అదనపు లోడ్ ఇచ్చుటకు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ సమస్యలు ఓవర్ లోడ్ వలన కాలిపోవుట, బిల్లులో పేరు మార్చుటకు, ఎల్టి కేటగిరి మార్చుటకు , విద్యుత్ సరఫరా కు సంబంధించిన సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గోరినేని నారాయణరావు, ఆయా మండలాల ఏఈలు లైన్మెన్లు హెల్పర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**

తెలంగాణ విమోచన దినోత్సవంలో భాగంగా భారతీయ జనతా పార్టీ వీణవంక మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. నిజాం నిరంకుశ విశృంఖలత్వానికి వ్యతిరేకంగా తెలంగాణగా పురుడు పోసుకున్న దినం, ఎన్నో ఉద్యమాల ఊపిరిలకు ఘన నివాళి సమర్పించిన స్వాతంత్ర్య దినం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, మాజీ



మండల అధ్యక్షులు ఆది రెడ్డి, గొట్టుముక్కుల సంపత్ రావు, మాజీ జడ్పీటీసి ప్రభాకర్, ఉడుత కుమార్, కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి, ముత్యాల రవీందర్, ఎనగంటి శ్రీనివాస్, లింగారెడ్డి, అమృత ప్రభాకర్, ఎల్లా గౌడ్, మారుమూల కొమురయ్య, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, అనిల్ రెడ్డి, శ్రీనివాస్, పర్లపెల్లి స్వామి, బూత్ అధ్యక్షులు మోటం శ్రీనివాస్, దాసరపు అశోక్, సంతోష్, నాగరాజు, శ్రీనివాస్, పోతులవేణి శ్రీనివాస్, విజయ్, ఓదెలు, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి హరీష్, కొలిపాక వెంకటేష్, బుర్ర సదానందం, కూచినపల్లి రాకేష్, అరవింద్, సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**- జెండా ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్**

**సూర్య, గంభీరావుపేట**



బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, ప్రసాద్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తొట్ల మల్లేష్ యాదవ్, నాయకులు గంట అశోక్ ఎలేందర్ నాగరాజు గౌడ్ పత్తి స్వామి రాజేందర్ రెడ్డి డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ కిషన్ రావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనలో ప్రతి పద్మశాలి బిడ్డ ముందుండాలి

- **పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి.**
- **సమాజ సేవకు పద్మశాలీలు అంకితం కావాలి.**
- **పద్మశాలి మండల శాఖ అధ్యక్షులు చిలుక పెంటయ్య.**

**సూర్య, చందుర్తి**



స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనలో పద్మశాలిలు ముందుండి ఆయన ఆశ సాధనకు కృషి చేయాలని చందుర్తి మండల పద్మశాలి సంఘ అధ్యక్షులు చిలక పెంటయ్య అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక మార్కండేయ దేవాలయంలో బుధవారం రోజున పద్మశాలి మండల స్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు వేముల శ్రీనివాస్, గాజుల సత్తయ్య, కార్యదర్శి మద్దిరాల సత్యనారాయణ, కోశాధికారి ఈగ శేఖర్, పులి మనోహర్, మద్దిరాల కిషన్, సలహాదారులు చిలుక దేవరాజు, చిలుక బాబు, బైరి విజయ్, వాసం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య - మానకొండూర్:**

ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు మానకొండూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.అనంతరం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనుడు నరేంద్ర మోడీ అని కొనియాడారు.దేశంలో మోడీ హవా కొనసాగుతుందన్నారు. యుగానికి ఒక యుగ పురుషుడు పుడతారంటారు. అతనే నరేంద్ర మోడీ అని చెప్పుకొచ్చారు.మోడీ నాయకత్వంలో దేశం ఎంతో పురోగతి చెందిందన్నారు. ఆర్థిక వ్యవస్థ కుదేలైనా తిరిగి గాడిలో పెట్టిన ఘనత మోదీకే దక్కుతుందన్నారు. ప్రజల కోసం,దేశం కోసం ఆలోచన చేసే మోడీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నబోయిన ఓదెలు,జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కర చారి, సేవా పక్వాడ మండల కన్వీనర్ అప్పని తిరుపతి, బొంగోని శ్రీనివాస్ రాపాక ప్రవీణ్,మీస రమణయ్య, బాషబోయిన ప్రదీప్ యాదవ్, నందగిరి బలరాం పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాన మంత్రి మోదీ 75 వ జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75 వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బుధవారం భారతీయ జనతా పార్టీ వీణవంక మండలం అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, రామిడి ఆదిరెడ్డి, దాసరపు ప్రభాకర్, సంపత్ రావు, దాట్ల వీరస్వామి, ఉడుత కుమార్, కొమురయ్య, స్వామి, రవీందర్, కొమ్మిడి శ్రీనివాస్, కొండల్ రెడ్డి, మోటం శ్రీనివాస్, అమృత ప్రభాకర్, దాసరపు అశోక్, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, హరీష్, వెంకటేష్, ఎనగంటి శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, కొలిపాక వెంకటేష్, అనిల్ రెడ్డి, వీరారెడ్డి, జాన్ అరవింద్, ఓదెలు, వెంకటేశ్వర్లు, రాకేష్, దామోదర్, సత్యనారాయణ, కార్యకర్తలు, విద్యార్థిని, విద్యార్థులు, అభిమానులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుడికి చేయూతనిచ్చిన స్నేహితులు

**సూర్య, హుజురాబాద్:**



తమ చిన్ననాటి స్నేహితుడు చేనుమల్ల ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతుండగా చూసి స్పందించిన బాల్య మిత్రులు బుధవారం ఆర్థికంగా అతడికి చేయూతను అందించారు. హుజురాబాద్ పట్టణానికి చెందిన చేనుమల్ల ప్రసాద్ చిరుద్యోగిగా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతనికి మూత్ర నాల సంబంధ వ్యాధి సోకడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. దాని చికిత్స కోసం డబ్బులు విపరీతంగా ఖర్చు కావడం, రోజువారి చికిత్స సైతం ఖర్చుతో కూడుకున్నది కావడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ప్రసాద్ ఇబ్బందులు తెలుసుకున్న హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1987 - 88 పదవ తరగతి చదివిన ఆయన బాల్య మిత్రులు స్పందించి వైద్య చికిత్స నిమిత్తం 35,500 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు పంజాల సతీష్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, పాల కిషన్ తదితరులు పాల్గొన్నారు. మూత్రనాల సంబంధ వ్యాధితో బాధ పడుతున్న ప్రసాద్ ను దయార్థ హృదయులైన వ్యక్తులు అతనికి ఆర్థిక సహాయం అందించాలని స్నేహితులు కోరారు. ప్రసాద్ సెల్ నెంబర్ 8985233072 కు నేరుగా సహాయం అందించాలని వారు కోరారు.

## మండలంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**

ప్రజాపాలన దినోత్సవం వేడుకలు బుధవారం మండల కేంద్రంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ విజయ్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మానకొండూరు పోలీస్ స్టేషన్లో సిఐ సంజీవ్ తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయంలో అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రం సుస్థిర ప్రజాపాలనతో సంక్షేమాన్ని పంచుతూ సర్వమతాలను ఆదరిస్తూ శాంతి సామరస్యాలకు ప్రతీకగా నిలిచిందన్నారు.

## ఘనంగా భగవాన్ విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**

ప్రపంచపు తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా పేరొందిన విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు మానకొండూర్ మండల కేంద్రంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ నందగిరి బలరాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కందిరాజి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్,నాయకులు వంగళ ఆంజనేయులు, రావుల శంకరా చారి, పూసల సాయి కుమార్, వంగళ విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

**సూర్య, గంగాధర**

దైవిక వాస్తుశిల్పి, విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరి ంచుకొని గంగాధర మండలం లోని విశ్వ బ్రాహ్మణులు విశ్వకర్మ జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణులు స్థానిక హనుమాన్ ఆలయం నుండి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయం వరకు వరకు విశ్వకర్మ చిత్రపటాన్ని శావాపై ఉంచి భక్తిశ్రద్ధలతో, భజన కీర్తనలతో కన్నుల పండువగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం మండల అధ్యక్షులు ఎర్రోజు ప్రసాద్, మనమయ సంఘం మండల అధ్యక్షులు బుచ్చయ్య, కొత్తపల్లి సత్యనారాయణ, విశ్వకర్మ ఐక్య సంఘం మండల అధ్యక్షులు పాములపర్తి రవీంద్ర చారితో పాటు కట్ట నరసింహ ాచారి, కనపర్తి శ్రీనివాస్, బెజ్జంకి చంద్రమౌళి, వెగ్గళం కృష్ణ, గాలిపెల్లి గంగాచారి, శ్రీరామోజు మధు, వెగ్గళం ప్రవీణ్, కుంబోజి శంకర్, కొత్తపల్లి దయాసాగర్, శ్రీనివాస్, శ్రీధర్, వేములవాడ గోపాల్, వెంకటస్వామి, పాములపర్తి రామస్వామి, సంతోష్, బ్రహ్మయ్య, శ్రీ రామోజు లక్ష్మణాచారి తదితరులు ఉన్నారు.

## ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ప్రధాని మోదీ

**- జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, కరీంనగర్**

భారత ప్రధాని నరేంద్ర మోది ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా నిలిచారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. సేవా పక్వాడ ప్రోగ్రాంలో భాగంగా ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్వాడ జిల్లా కన్వీనర్, కో కన్వీనర్ ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, దురుశెట్టి సంపత్ ల ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ వైశ్య భవన్లో భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, సేవా పక్వాడ కన్వీనర్ ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు, సేవా పక్వాడ కో కన్వీనర్ దురుశెట్టి సంపత్ , నాయకులు దూబల శ్రీనివాస్, ఎన్నం ప్రకాష్ , బల్బీర్ సింగ్ , గుజ్జ శ్రీనివాస్ , సిద్ది సంపత్ , రాజు , తణుకు సాయి, పాదం శివరాజ్, మహిపాల్ రెడ్డి , కైలాస నవీన్ , వినోద్ , అక్షయ్ , గాజుల స్వప్న లతోపాటు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు , పట్టణ బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోదీ జన్మదిన వేడుకలు

**సూర్య, గొల్లపల్లి**

వికసిత భారత్ ధ్యేయంగా పనిచేస్తున్న మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిండు నూరేళ్ళు ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని ధర్మపురి అసెంబ్లీ మాజీ కన్వీనర్ కస్తూరి సత్యం ఆకాంక్షించారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ సీనియర్ నాయకులు ఊట్కూరు సత్యనారాయణరెడ్డి, కొక్కు లక్ష్మణ్, భీమ మహేష్, పాదం మహేష్ , పటేల్ ఎలేటి లింగారెడ్డి , జంగిల్ ఎల్లయ్య, గద్దె పోశయ్య, బైరం నారాయణ, ఎలేటి స్వామి రెడ్డి, సంకటి గంగారాజం, అనుమండ్ల రాఘవరెడ్డి, తాడూరి బ్రహ్మం, చెన్నాడి ఉమామహేశ్వరరావు, వుసికమల్ల సత్తన్న, సాయిని రాజు,సాంబారి శ్రీనివాస్, బరిగెల భూమయ్య , బత్తిని శ్రీనివాస్, చింతకుంట నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## విలీనం విమోచనల సాకుతో ప్రజలను దిగ్భ్రాంతులకు గురి చేస్తున్న కాంగ్రెస్ బిజెపిలు

**సూర్య, కోరుట్ల రూరల్**

విలీనమా విమోచనమా విద్రోహమా కాంగ్రెస్ పార్టీ ఒక మాట చెబుతు బిజెపి పార్టీ మరొక మాట్లాడుతూ ప్రజలను దిగ్భ్రాంతులకు గురిచేస్తు న్నారు. మాయమాటలు అర్థం కాని ప్రజలు టీవీఎస్ ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి వి అంజయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తను మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు అర్థం కాని రీతిలో ఒకరు విమోచనము అంటూ మరొకరు విలీనము అని అంటూ మరొక పేరుతో విద్రోహం అని కొందరు